సాక్షి 24|7

మంచిర్యాల

మంగళవారం 2-1-2018




గ్రామాల్లో కలపను సైజులుగా కోస్తున్న దృశ్యం (ఫైల్)



ఉడుంపూర్ రేంజ్‌కు చెందిన ఓ అధికారి చేయిస్తున్న ఫర్నిచర్

కలప దందా.. కాసుల పంట




దేవాపూర్ సమీపంలో సైకిళ్ల ద్వారా తీసుకెళ్తున్న దుంగలను పట్టుకున్న అధికారులు (ఫైల్)

- ఇచ్చోడ నుంచి చెన్నూర్ దాకా ఆగని అక్రమ రవాణా
- అటవీశాఖ అధికారులు, సిబ్బంది సహకారం
- జన్నారంలో ఆదివాసీ యువకుడిపై దాడితో మరోసారి వెలుగులోకి
- చెన్నూర్‌లో టీఆర్‌ఎస్ నేత, ఇచ్చోడలో కాంగ్రెస్ నేతల దందా
- జన్నారం, అభయారణ్యం పరిధిలో వివిధ మార్గాల ద్వారా రవాణా
- నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాల, హైదరాబాద్ తరలింపు
- నామ్‌కే వాస్తేగా చెక్‌పోస్టులు

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల:

పూర్వ ఆదిలాబాద్ జిల్లాలో టేకు కలప అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఓ వైపు మహారాష్ట్ర, మరోవైపు గోదావరి, ప్రాణహిత నదులు సరిహద్దులుగా ఉన్న ఈ జిల్లా నుంచి విలువైన టేకు కలప స్మగ్లింగ్ అవుతున్నా... అడ్డుకునే యంత్రాంగం లేకుండా పోయింది. సైకిళ్లు, మోటారు సైకిళ్లు మొదలుకొని కార్లు, వ్యాన్లు, ఎడ్లు వంటివన్నీ అడవుల నుంచి టేకు రవాణాకు సాధనాలుగా మారాయి. గోదావరి, ప్రాణహిత నదుల గుండా టేకు కలప - మిగతా 2లో▸



హాజీపూర్ మండలంలో రైతులకు దస్త్రాలను అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

మొత్తం భూమి (ఎకరాలు)	8,81,163
వివాదాలు లేని భూమి	7,85,250
రైతుల భూమి	3,96,869
ప్రభుత్వ భూములు	3,88,381
మిగులు భూములు	95,913
మొత్తం సర్వే నంబర్లు	3,89,279
క్లియరెన్స్ పొందినవి	3,14,668
ప్రభుత్వ శాఖలవి	74,611

భూసర్వే పూర్తి

కలెక్టర్ ఆమోదంతో త్వరలోనే ప్రాథమిక నివేదిక

మంచిర్యాలసిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన సర్వే పూర్తయింది. జిల్లా రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిర్ణీత గడువులోగా ఈ సర్వేను పూర్తి చేశారు. గతేడాది సెప్టెంబర్ 15న ప్రారంభమైన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం డిసెంబర్ 31 తేదీలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. నిర్దేశిత సమయంలోనే భూముల రికార్డులను పరిశీలించి తప్పొప్పులను సరిదిద్దడానికి కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ 55 బృందాలను ఏర్పాటు - మిగతా 2లో▸

బెల్లంపల్లి కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆహారం వడ్డిస్తున్న దృశ్యం



మెనూ మార్చడం మంచిదే..



మెనూ మార్చడం వల్ల మాకు మరింత పౌష్టికాహారం అందుతుంది. ఇప్పటివరకు చికెన్, ఎగ్‌తోనే సరిపెట్టారు. ప్రస్తుతం మటన్ కూడా అందించాలని నిర్ణయించడం ఆనందంగా ఉంది. కొంతమంది చికెన్ తినడానికి అయిష్టత కనబరుస్తున్నారు. మటన్‌ను మెనూలో చేర్చడం వల్ల ఇష్టంగా తినడానికి వీలు కలిగింది. నెయ్యి కూడా అందించడం మంచి నిర్ణయమే.

– సంధ్యారాణి, బెల్లంపల్లి

కొత్త మెనూ

బెల్లంపల్లి/చెన్నూర్: విద్యార్థులకు మరింత మెరుగైన పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మెనూను సవరించింది. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లోని బాలికల వసతిగృహాలు, గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కొత్త మెనూ ప్రవేశపెట్టింది. మారిన మెనూ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. కొత్త మెనూలో - మిగతా 2లో▸

వేడుకలకు రూ.30 కోట్లు

- నూతన సంవత్సర వేడుకల్లో భారీగా ఖర్చు
- రూ.22 కోట్లు మద్యానికే వెచ్చించిన వైనం
- మాంసం, కేకులు, ఇతర వాటికి అదేస్థాయిలో..



3లో

మినీ FOCUS

నిర్మల్‌లో తేనెశుద్ధి 7లో

కలప దందా.. కాసుల పంట

▶మొదటిపేజీ తరువాయి

దుంగలనే తెప్పలుగా మార్చి ఆవలి ఒడ్డుకు చేరుస్తున్నారు. అడపాదడపా కలప స్మగ్లర్లను పట్టుకొని, కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అడవి నుంచి కలప ఉమ్మడి జిల్లా సరిహద్దులను దాటకుండా చుట్టూరా చెక్‌పోస్టులు ఉన్నప్పటికీ, అవి నామ మాత్రంగానే మిగిలాయి. కలప అక్రమ రవాణాదారులతో అటవీ సిబ్బంది చేతులు కలపడం వల్లనే ఆదిలాబాద్ అడవుల్లో టేకుకు రక్షణ లేకుండా పోతుందనేది నగ్న సత్యం. ఇటీవల జన్నారంలో ఆదివాసీ వ్యక్తి భీంరావు తలపై బలంగా మోది చనిపోయాడని వదిలేసిన ఉదంతంలో అల్లర్లు చెలరేగగా, కలప స్మగ్లర్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేటతెల్లమైంది. ఎలుక శ్రీను, లచ్చయ్యగౌడ్ అనే వ్యక్తులు కలప అక్రమ రవాణా చేస్తున్న విషయాన్ని సత్తయ్య గౌడ్ అనే అటవీ శాఖ ఉద్యోగికి తెలుపగా, ఆ విషయాన్ని సదరు ఉద్యోగి స్మగ్లర్ల చెవిన వేయడంతో ఈ దాడి జరిగింది.

జన్నారంలో అధికారుల అండతోనే..

జన్నారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అటవీశాఖ అధికారులే స్మగ్లర్లకు పరోక్షంగా కలప తరలింపునకు సహకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇందన్‌పల్లి రేంజ్‌లోని ఇందన్‌పల్లి, కలమడుగు బీట్ అధికారులను మూడు నెలల క్రితం సస్పెండ్ చేశారు. ఐదు నెలల క్రితం ఉడుంపూర్ రేంజ్ కల్లెడ సెక్షన్ నుంచి వాహనం ద్వారా టేకు దుంగలను ఎనిమిది సార్లు దర్జాగా తరలించగా తొమ్మిదవసారి అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఒక బీట్ సెక్షన్ అధికారిని సస్పెండ్ చేశారు. తాజాగా ఆదివాసీ యువకుడు భీంరావుపై జరిగిన హత్యాయత్నంలో వాచర్ సత్తయ్య గౌడ్‌ను అరెస్టు చేశారు. ఉడుంపూర్ రేంజ్ పరిధిలోని ఇస్లాంపూర్ సెక్షన్‌లో పని చేస్తున్న ఓ అధికారి కలపతో ఫర్నిచర్ చేయించి అమ్ముకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

ప్రాణహిత నది నుంచి నెలకు రూ.అరకోటి విలువైన కలప...

పూర్వ ఆదిలాబాద్‌కు తూర్పు ప్రాంతమైన కోటపల్లి, వేమనపల్లి మండలాలు ఒకప్పుడు టేకు కలపకు పెట్టింది పేరు. కలప స్మగర్లు జిల్లాలో టేకును లేకుండా చేశారు. దాంతో సరిహద్దులోని మహారాష్ట్రపై కన్నేశారు. మహారాష్ట్ర నుంచి గత ఐదేళ్లుగా నెలకు సుమారు రూ.50 లక్షలకు పైగా టేకును మంచిర్యాల జిల్లా మీదుగా అక్రమ రవాణా సాగిస్తున్నారు. కలప రవాణాకు అడ్డు వచ్చిన అధికారులపై దాడులు చేస్తున్నారు. ప్రాణహిత నదిలో కలప దుంగలను తెప్పలుగా కట్టి ఎగువ ప్రాంతంలో వదిలేస్తే దిగువ ప్రాంతాలైన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం, వేమనపల్లి మండలం సుంపుటం గ్రామాలకు చేరుకుంటుంది. జలమార్గం గుండా వచ్చిన కలపను అక్కడి నుంచి స్మగ్లర్లు వాహనాల్లో చెన్నూరు, మంచిర్యాల, గోదావరిఖని తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకోవడం ఇప్పటికీ సాగుతోంది.

చెన్నూరులో 'బాపు'రే...

మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున కలప అక్రమ రవాణా వెనుక చెన్నూరుకు చెందిన ఓ అధికార పార్టీ నాయకుడి హస్తం ఉంది. మాజీ సర్పంచ్ కూడా అయిన ఈ నాయకుడి కనుసన్నల్లోనే మహారాష్ట్ర నుంచి చెన్నూరుకు నదీ మార్గంలో టేకు యథేచ్ఛగా వచ్చి చేరుతుందని సమాచారం. సరిహద్దు ప్రాంతంలో పని చేస్తున్న ఫారెస్ట్ అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఎక్కడికక్కడ ముడుపులు చెల్లించి కలపను అక్రమ రవాణా సాగిస్తాడనే పేరుంది.

ఇచ్చోడలో అధికార, ప్రతిపక్ష నేతలు..

ఇచ్చోడ కలప స్మగ్లింగ్ రాకెట్ ఓ కాంగ్రెస్ నాయకుడి కనుసన్నల్లో సాగుతుందనే ఆరోపణలున్నాయి. ఇటీవల ఇచ్చోడ కలప డిపోలో మాయమైన టేకు దుంగలు ఓ కాంగ్రెస్ నేత ఇంట్లో దొరకడంతో కేసులు కూడా నమోదయ్యాయి. కేశపట్నం గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి కుమారుడు కలప రవాణాలో కీలకంగా పనిచేస్తున్నాడు. ఇతనిపై ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌లో పలు కేసులు నమోదయ్యాయి. రెండు నెలల క్రితం కలప రవాణాకు పాల్పడుతుండగా అడ్డుచ్చొని అటవీశాఖ సిబ్బందిపై దాడిచేసిన సంఘటనలో కేసు నమెదు చేశారు. మండల కేంద్రంలో నివాసముంటున్న సదరు వ్యక్తి ఖరీదైన కారులో తిరుగుతూ అటవీశాఖ చెక్‌పోస్టుల వద్ద పెద్ద మొత్తంలో ముట్టచెప్పి కలప వాహనలను జిల్లా సరిహద్దులు దాటిస్తాడని ప్రచారంలో కూడా ఉంది. ఇదే కేసులో ఇతని వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని సీజ్ చేశారు. కేశవపట్నం గ్రామానికే చెందిన మరో అధికార పార్టీ నాయకుడు అనుచరులతో కలిసి అక్రమ కలప రవాణా చేస్తుండగా స్థానిక పోలీసులు వాహనాన్ని పట్టుకున్నారు. అయితే నియోజకవర్గ నేత కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేసినట్లు సమాచారం.

జన్నారంలో అధికారులపై దాడులు

కలప రవాణాకు సహకరిస్తూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు ఓవైపు ఉండగా... అడవుల్లో జరుగుతున్న కలప స్మగ్లింగ్‌ను అడ్డుకుని దాడికి గురైన వారు మరికొందరు ఉన్నారు. 2014లో కామన్‌పల్లి బీట్‌లో పని చేస్తున్న బీట్ అధికారి సీతారాంను దేవునిగూడకు చెందిన కొందరు కలప దొంగలు కొట్టి గాయపరిచారు. ఈ సంఘటనలో ముగ్గురిపై కేసులు నమోదయ్యాయి. 2016 నవంబర్ 12 న కవ్వాల్ బంగారు తాండా బీట్ అధికారి కిరణ్‌పై దేవునిగూడకు చెందిన కొందరు కలప స్మగ్లర్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో తొమ్మిది మందిపై కేసు నమోదైంది. అయితే స్మగ్లర్లకు కిరణ్ వెళ్లిన విషయం తెలిపింది అటవీశాఖలో పని చేస్తున్న ఓ వ్యక్తి అని ఆరోపణలు వినవచ్చాయి.

అక్రమ రవాణా మార్గాలు ఇవే..

ఏజెన్సీ ప్రాంతంలోని తాటిగూడ, దంపూర్, ఎర్రబండ, మంగి, గుండాల, కొమ్ముగూడ, దండెపల్లి, పాత మామిడిపల్లి, తిర్యాణి, దేవాపూర్ మీదుగా మంచిర్యాలకు, అక్కడి నుంచి ఇందారం చెక్‌పోస్టు కళ్లు కప్పి పూర్వ కరీంనగర్ జిల్లాలోకి రవాణా చేస్తున్నారు.

- కవ్వాల్, కొత్తూరుపల్లి, కిష్టాపూర్, ఇందన్‌పల్లి, కలమడుగు, నార్లాపూర్‌లలో సేకరించిన టేకు కలపను ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ట్రక్కుల ద్వారా లక్సెట్టిపేట గుండా ధర్మపురి, జగిత్యాల ద్వారా రవాణా చేస్తున్నారు.
- కల్లెడ, దోస్తనగర్, ఉడుంపూర్, బీజీపూర్, గండిగోపాలపూర్ ద్వారా నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల సరిహద్దులు దాటిపోతోంది.
- ఇచ్చోడ ప్రాంతంలో కలప స్మగ్లర్లు బోథ్ మండలం ఘన్‌పూర్ నుంచి మహారాష్ట్రకు, అలాగే బైంసా, బాసర నుంచి నిజామాబాద్‌కు తరలిస్తున్నారు.
- కలప స్మగ్లింగ్‌కు సంబంధించి కేశవపట్నం, గుండాల, జోగిపేట్, ఎల్లమ్మగూడ గ్రామాలకు చెందిన 230 మందిపై ఇచ్చోడ పోలీస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నేరడిగొండ, గుడిహత్నూర్, పోలీస్టేషన్లలో కూడా మరో 50 మంది కలప స్మగ్లింగ్ కేసులు నమోదు చేశారు.

భూ సర్వే పూర్తి

▶మొదటిపేజీ తరువాయి

చేశారు. మొదట్లో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ తన మీద భుజాల మీద వేసుకున్నారు. జిల్లా పరిపాలనతో పాటు భూ ప్రక్షాళన సర్వేపై అధిక శ్రద్ధ చూపారు. నవంబర్ మొదటి వారంలో జాయింట్ కలెక్టర్‌గా సురేందర్‌రావు బాధ్యతలు తీసుకున్నారు. అప్పటినుంచి ఇటు కలెక్టర్, అటు జాయింట్ కలెక్టర్ ఇద్దరూ ఈ పని భారాన్ని మోశారు. నిత్యం క్షేత్రపర్యటనలు చేస్తూ సర్వే సిబ్బందికి సలహాలు, సూచలను అందిస్తూ, లోపాలను సరిదిద్దుతూ పర్యవేక్షణ చేశారు. దీంతో కొద్ది రోజులపాటు నెమ్మదిగా నడిచిన కార్యక్రమం నవంబర్, డిసెంబర్‌లో వేగవంతమైంది. నిర్ణీత సమయంలోనే రెవెన్యూ రికార్డుల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేసిన అధికారులు ప్రాథమిక నివేదికను కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి పంపడానికి సిద్ధమవుతున్నారు.

సజావుగా సాగిన సర్వే..

భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు, సిబ్బందితో 55 బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్ ఉన్నారు. వీరితో పాటు ప్రత్యేక అధికారులుగా ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇద్దర డిప్యూటీ కలెక్టర్లు, ఇద్దరు ఆర్డీఓలు ఉన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో 55 బృందాలు రోజుకు పది పదిహేను వేల సర్వేనంబర్లను పరిశీలించారు. భూ రికార్డుల్లో తేడాలను గుర్తిస్తూ అక్కడికక్కడే తప్పు ఒప్పులను సవరించారు. భూమి లేకున్నా ఉన్నట్టు నమోదైన పలు సర్వే నంబర్లను రికార్డుల నుంచి తొలగించారు. ఆన్‌లైన్‌లో నమోదుకాని వాటిని నమోదు చేయడానికి ఆదేశాలు అందజేశారు. ప్రక్షాళన కార్యక్రమంలో ఎన్నో సమస్యలు, ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వాటిని సమన్వయంతో పరిశీలిస్తూ రికార్డుల్లో నమోదు చేశారు. పట్టాదారులకు అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పరిశీలనలో దేవాదాయ, వక్ఫ్‌బోర్డు, ఇరిగేషన్, రోడ్లు–భవనాల శాఖలకు చెందిన భూములను పరిశీలించారు. వెంచర్లుగా మారిన భూములతో పాటు దేవాదాయ, అటవీ, బంజరు, శిఖం, గుట్టలు, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు తేల్చారు. రోడ్లకు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు సేకరించిన భూముల వివరాలను గుర్తించి రికార్డుల్లో నమోదు చేశారు. నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులు పెట్టుకున్న లక్ష్యం పూర్తికావడం విశేషం.

ప్రభుత్వానికి నివేదిక

ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన సర్వే పూర్తయ్యింది. రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది అనుకున్న ప్రకారం పనులు పూర్తి చేశారు. గ్రామసభల్లో తీర్మానం చేశాం. ప్రతి సర్వే నంబర్‌తో పాటు అన్ని రకాల భూముల వివరాలను పరిశీలించాం. ప్రాథమిక నివేదికను తయారు చేసి కలెక్టర్ ఆమోదంతో త్వరలోనే ప్రభుత్వానికి పంపిస్తాం.

– సురేందర్‌రావు, జిల్లా జాయింట్ కలెక్టర్

కొత్త మెనూ

▶మొదటిపేజీ తరువాయి

మాంసాహారానికి తగిన ప్రాధాన్యత కల్పించారు. ఇదివరలో అంతగా మాంసాహాన్ని మెనూలో చేర్చలేదు. చికెన్, గుడ్డుకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం మాంసం, నెయ్యిని అదనంగా చేర్చారు. కొత్త మెనూ ప్రకారం సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజులు కోడిగుడ్డు అంది స్తారు. ఆరు రోజులు పండ్లను సాయంత్రం స్నాక్స్ సమయంలో లేదా డిన్నర్ సమయంలో ఇస్తారు. నెలలో 1,3,5 ఆదివారాలు చికెన్‌తో మధ్యాహ్నభోజనం పెడుతారు. ఐదు ఆదివారాలు వచ్చినప్పుడు 2, 4వ వారాల్లో మటన్‌తో వడ్డిస్తారు. మిగతా రోజుల్లో పాత మెనూ ప్రకారంగా ఆహార పదార్థాలను అందజేస్తారు. అల్పాహారంగా ఇడ్లీ, పూరీ నాలుగు చొప్పున, చపాతీ రెండు చొప్పున ఇస్తారు. ప్రతిరోజు కూరగాయలతో చేసిన కూరలు తప్పక భోజనంలో వండి పెడతారు. ప్రతి శనివారం మిఠాయిలు అందిస్తారు. ఆదివారం మినహా ఇతర రోజుల్లో ఆహారంలో నెయ్యిని చేర్చారు. ప్రతి విద్యార్థికి 150 గ్రాముల పాలు అందిస్తారు. ఆహార పదా ర్థాలను సాదాసీదా వంటనూనెలతో కాకుండా విజయ కంపెనీ వేరుశనగ నూనె లేదా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, రైస్‌బ్రాన్ ఆయిల్‌ను మాత్రమే వినియోగిస్తారు.

3600 మంది విద్యార్థులకు మేలు..

మంచిర్యాల జిల్లాలో 18 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఐదు ఆదర్శ పాఠశాలలు, రెండు టీఎస్‌ఆర్‌ఈఐఎస్ పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 3600మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి

నిరుపేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి ఉద్యోగ రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మండలానికో కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. ప్రతి రోజు పప్పు, కూరగాయాలతో సాధారణ భోజనం అందించడంతో విద్యార్థులు సరైన పౌష్టికాహారం అందడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో విద్యార్థుల్లో వయస్సుకు తగిన శారీరక ఎదుగుదల లోపిస్తోంది. ముఖ్యంగా బాలికలు రక్తహీనతకు గురవుతున్నారు. తద్వారా తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. చదువుపై శ్రద్ధ లోపించడం జరుగుతోంది. పరీక్షల్లో ఉత్తీర్ణశాతం సైతం వసతిగృహ విద్యార్థులు వెనుకబడుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు కొత్త మెనూ దోహదపడుతుందని భావిస్తున్నారు.

మాంసం పట్ల జాగ్రత్త..!

అయితే కొత్త మెనూ అమలులో ముఖ్యంగా మాంసం వడ్డించడంలో కొన్ని ఇబ్బందులున్నాయి. ఇప్పటివరకు చికెన్, ఎగ్‌ను మాత్రమే కాంట్రాక్టర్లు సరఫరా చేశారు. కొత్తగా మటన్, నెయ్యిని అందించాలని ఆదేశించడంతో ఎంతమేరకు నాణ్యత కల్గిన మాంసాహారం అందుతుందనేది అనుమానంగా ఉంది. జిల్లాలో జంతు వధశాలలు లేకపోవడంతో చాలామట్టుకు కలుషితమైన చోట్ల, అపరిశుభ్రమైన వాతావరణంలో, రోగాల బారినపడిన మేకలు, గొర్రెలను వధించి మటన్ విక్రయాలు చేస్తున్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యానికి ఏదైనా హాని జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త మెనూ ఎంతమేరకు సమర్థవంతంగా అమలవుతుందనేది వేచి చూడాల్సిందే.

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం



పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వం తాజాగా ఆహార విషయంలోనూ శ్రద్ధ కనబర్చడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ నిర్ణయాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాం.

– తిరుపతమ్మ, బెల్లంపల్లి, కేజీబీవీ

సంతోషంగా ఉంది

పాత మెనూ కంటే రెట్టింపు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కొత్త మెనూను అమలు చేయడం సంతోషంగా ఉంది. పాత మెనూ బాగానే ఉన్నా సమృద్ధిగా పోషకాలు లభించక చాలా మందికి తరచూ అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. దీంతో చదువుపై శ్రద్ధ పెట్టలేకపోతున్నాం.

–ఎం.రమ్య, 10వ తరగతి, కోటపల్లి కేజీబీవీ

మేలు జరుగుతుంది

ప్రభుత్వం అమలు చేయనున్న కొత్త మెనూతో పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. నిరుపేద విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొత్త మెనూ ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం నిర్ణయాన్ని హర్షిస్తున్నాం.

–డి.సౌందర్య, భీమారం కేజీబీవీ

జనవరి నుంచే అమల్లోకి..

కస్తూరిబా గాంధీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త మెనూ అమల్లోకి వచ్చింది. దీంతో విద్యార్థులకు మరింత మెరుగైన ఆహారం అందుతుంది. మెనూ అమలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.

– రవికాంత్‌రావు డీఈవో

వేడుకలకు రూ.30 కోట్లు

ఆదిలాబాద్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సంబరం అంబరాన్నంటింది. ఏడాది చివరి రోజు ఆదివారం కలిసి రావడం యువతలో జోష్ పెంచింది. డిసెంబర్ 31, జనవరి 1న రెండు రోజులూ విందు, వినోదాలకు భారీగా వెచ్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, కోల్‌బెల్ట్ పరిధిలోని మందమర్రి, సీసీసీ, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, తాండూర్ తదితర మండలాలు, పట్టణాల్లో మొత్తంగా వేడుకలకు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మద్యం, మాంసాహారానికి వెచ్చించారు. బేకరీల్లో కేక్‌లు, మిఠాయిల కొనుగోళ్లు, డైరీలు, క్యాలెండర్ల కొనుగోలు, టపాసులు, డీజేల ఏర్పాటుకు డబ్బులు వెచ్చించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో ఖర్చు చేశారు.



మంచిర్యాల మార్కెట్‌లో చికెన్ అమ్మకాలతో సందడిగా ఉన్న దృశ్యం



మద్యం దుకాణంవద్ద రద్దీగా ఉన్న జనం

మద్యం జోరు..

నూతన సంవత్సరం సందర్భంగా ఆది, సోమవారాల్లో పెద్ద ఎత్తున మద్యం విక్రయాలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో డిసెంబర్ 31, జనవరి 1నాటి కోసం మద్యం వ్యాపారులు వారం రోజుల ముందే నుంచే మద్యాన్ని ఉట్నూర్, గుడిపేట లిక్కర్ డిపోల నుంచి దిగుమతి చేసుకుని నిల్వ చేశారు. వేడుకల నేపథ్యంలో రూ.22 కోట్ల వరకు మద్యం విక్రయాలు జరిగినట్లు సమాచారం. 2016 సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 1 అర్ధరాత్రి వరకు రూ.18 కోట్ల ఆదాయం రాగా ఈ ఏడాది రూ.4 కోట్లు ఎక్కువగానే సమకూరినట్లు తెలుస్తోంది. ఇటు మద్యం అమ్మకాలపై ప్రభుత్వం లక్ష్యం విధించడంతోపాటు ఇటీవల 9 శాతం మద్యం ధరలు పెరిగాయి. ధరల పెరుగుదల ప్రభావం మద్యం విక్రయాలపై కనిపించలేదు. మాంసం, చికెన్ కూడా అదేస్థాయిలో విక్రయాలు జరిగాయి. అసలే ఆదివారం పైగా నూతన సంవత్సరం వేడుకలు కావడంతో ప్రతి ఇంట్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాంసం, కేక్‌లు, స్వీట్లు, టపాసులు, గ్రీటింగ్‌లు, డీజే సౌండ్ సిస్టంలకు రూ.8 కోట్లు ఖర్చుచేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కొత్త సంవత్సరం వేడుకలకు అధిక మొత్తంలో ఖర్చు చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సంబరాలు చేసుకున్నారు.

ఇటు కేక్‌లు...

అటు మిఠాయిలు...

నూతన సంవత్సరం సందర్భంగా మిఠాయి, బేకరీ దుకాణాలు కిటకిటలాడాయి. హోటళ్లు, చైనీస్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, వస్త్ర దుకాణాలు, ఎలక్ట్రానిక్, హోం అప్లయెన్స్ ఇలా పలు వ్యాపార సంస్థల్లో జోరుగా వ్యాపారం సాగింది. మంచిర్యాల జిల్లాలో రూ.40 లక్షల వరకు కేక్‌ల అమ్మకాలు జరిగాయి. అంటే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చూస్తే దాదాపు కోటిన్నర రూ.లకు పైగా బేకరీలు కేక్‌ల వ్యాపారాన్ని జరిపాయి. కూల్‌డ్రింక్స్ కూడా పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయి. ఏదేమైనా కొత్త సంవత్సరం ప్రజలకు ఆనందాన్ని పంచడానికి భారీగా ఖర్చు పెట్టించింది.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

భైంసా(బాసర): మండలంలోని బీద్రెల్లి గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. బీద్రెల్లికి చెందిన కల్పన్ (35) సోమవారంరాత్రి కాలినడకన పంటపొలాలకు వెళ్తుండగా భైంసాకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెనక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కల్పన్ అక్కడిక్కడే మృతి చెందాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు కిందపడి ఒకరు మృతి

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు ప్రాంతంలో సోమవారం రైలు కిందపడి ఒకరు మృతి చెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ భోజన్న తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో మృతునికి సంబంధించిన ఐడీ కార్డ్, ఫోన్ నంబర్ ఆధారంగా పిట్టల్‌వాడకు చెందిన అడ్గుర్ మంజప్పా (50)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంజప్ప కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని మృతుని కుమారుడు సతీశ్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

చెట్టును ఢీకొన్న కారు

- ఇంజన్‌లో మంటలు
- ఐదుగురికి గాయాలు



దగ్ధమవుతున్న కారు

ఖానాపూర్: మండల కేంద్రంలోని కుమురంభీం చౌరస్తా సమీపంలో ఖానాపూర్ వెళ్లే మార్గంలో చెట్టుకు కారు ఢీకొన్న ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. నిర్మల్‌కు చెందిన అయ్యప్ప స్వాములు కేరళలోని శబరిమల పయనంలో భాగంగా వరంగల్ వెళ్తుండగా కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో వాహనం ఇంజన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. డ్రైవర్ రవికుమార్, ఎం.గజేందర్‌బాబు, సంజీవ్‌కుక్క, శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి నుండి నిర్మల్‌కు రెఫర్ చేశారు. సీఐ ఆకుల అశోక్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

న్యూఇయర్ వేడుకల్లో విషాదం

- వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం
- ముగ్గురికి గాయాలు



మేకల స్వామి(ఫైల్)



ఆసుపత్రిలో చరణ్ మృతదేహం

రామకృష్ణాపూర్(చెన్నూర్): నూతన సంవత్సర వేడుకలు రామకృష్ణాపూర్‌లో విషాదాన్ని నింపాయి. తన స్నేహితులకు శుభాకాంక్షలు చెప్పేందుకు ఇంటి నుంచి బయలుదేరిన ఓ యువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. ఆదివారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ సంఘటన ఏజోన్ ఏరియాలో విషాదాన్ని నింపింది. పట్టణంలోని అల్లూరి సీతారామరాజునగర్‌కు చెందిన మేకల స్వామి(21) తన స్నేహితుడు సాగర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆర్‌కే1 నుంచి రామాలయం వైపు వస్తుండగా జోడువంపుల ఏరియా వద్ద బైక్ స్కిడ్ అయ్యి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో స్వామి తలకు బలమైన గాయాలుకాగా ఆసుపత్రికి తరలించే లోపే మృత్యువాతపడ్డాడు. ప్రమాదంలో మోటార్‌సైకిల్ వెనుక కూర్చున్న సాగర్‌కు తీవ్రగాయాలు కాగా అతనిని మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి లింగయ్య కొంతకాలం కిత్రం చనిపోయాడు. ఇంట్లో చిన్నవాడైన స్వామి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై ప్రేంకుమార్ తెలిపారు.

వంజర్‌లో యువకుడు

సారంగాపూర్(నిర్మల్): మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన మల్లి చరణ్(15) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ సోమవారం నిర్మల్ ఏరియా ఆసుపత్రిలో మృతి చెందాడు. న్యూఇయర్ వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి విందు నిమిత్తం చరణ్, అతని స్నేహితులు లక్ష్మణ్, చందులు కలిసి బీరవెల్లి గ్రామం నుంచి చికెన్ తీసుకువచ్చేందుకు ద్విచక్రవాహనంపై బీరవెల్లి గ్రామానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బీరవెల్లి రైస్‌మిల్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని ఢీకొట్టారు. ఘటనలో చరణ్‌తో పాటు అతని స్నేహితులు లక్ష్మణ్, చందు, రైతు మస్కరి భోజన్న, అతని రెండు ఎడ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను 108అంబులెన్స్‌లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చరణ్ మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవీందర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఆసిఫాబాద్‌క్రైం: మండలంలోని బూర్గుడ సమీపంలో సోమవారం బొలెరో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో బూర్గుడ గ్రామానికి చెందిన పూదరి నారాయణకు తీవ్రగాయాలయ్యాయి. నారాయణ తన వ్యవసాయ క్షేత్రంలో పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతున్నాడు. ఈక్రమంలో ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాల్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. జరిగిన ఘటనలో నారాయణ ముఖం, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మంచిర్యాలలోని ఆసుపత్రికి తరలించారు.

'విప్లవమాత' లక్ష్మి కన్నుమూత



జోహార్లు అర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

బెల్లంపల్లి: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో ఒకరైన అమరుడు గజ్జెల గంగారాం మాతృమూర్తి బెల్లంపల్లి కన్నాల బస్తీకి చెందిన గజ్జెల లక్ష్మి (85) మృతి చెందింది. కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మి ఆదివారం రాత్రి 9:30కి ఆమె స్వగృహంలో కన్నుమూసింది. ఆమె మరణ వార్త తెలియగానే విప్లవోద్యమంలో పనిచేసి ప్రభుత్వానికి లొంగిపోయిన మాజీలు, సానుభూతిపరులు, రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, పుర ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మృతదేహంపై పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం భౌతిక కాయంపై ఎర్ర జెండాను కప్పి ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని కన్నాలబస్తీ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికాస మాజీ నాయకులు మహ్మద్ హుస్సేన్, ఎం.సత్యనారాయణ, విరసం రాష్ట్ర నాయకుడు అల్లం రాజయ్య, అమరుల బంధు మిత్రుల కమిటీ రాష్ట్ర నాయకులు శాంతక్క, బాలసాని రామయ్య, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, ఐఎన్‌టీయూసీ కేంద్రకమిటీ నాయకుడు ఎస్.రాజమొగిలి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డునారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి మంతెన మల్లేశ్ పాల్గొన్నారు.

ఏడుగురు సంతానంలో..

లక్ష్మికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. రెండో కుమారుడు గజ్జెల గంగారాం వరంగల్ ఆర్ఈసీలో బీటెక్ చదివి విప్లవోద్యమానికి ఆకర్షితుడై అజ్ఞాతంలోకి వెళ్లాడు. అన్నను స్ఫూర్తిగా తీసుకున్న చెల్లెలు సరోజ కూడా పీపుల్స్‌వార్‌లో చేరి రహస్య జీవితం గడిపారు. తల్లికూడా అదే బాటను సమర్థించి విప్లవమాతగా పేరు తెచ్చుకుంది.1981లో మహారాష్ట్ర సరిహద్దులో ప్రమాదవశాత్తు చేతిలో బాంబుపేలి గంగారాం అకాలమరణం చెందగా టెక్నికల్ కమిటీలో సభ్యురాలిగా పనిచేస్తున్న సరోజ 2013లో అనారోగ్యంతో మృతి చెందింది.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

గుంటూరు / ఆదిలాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

31.8°/13.8° / 29.4°/06.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు ..దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522





Padi-Panta

నీటి యాజమాన్యంతో అధిక దిగుబడి

మంచిర్యాలఅగ్రికల్చర్: సాగునీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేస్తే రైతుకు లాభం జరుగుతుంది. సరైన దశల్లో నీరు అందించకపోతే పెట్టుబడులు సైతం మీద పడి అప్పుల ఊబిలో కూరుకపోయే అవకాశముంది. రబీలో నీటి యాజమాన్యాన్ని ఎలా పాటిస్తే పంటలు కాపాడుకోవచ్చనే దానిపై మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారులు పలు విషయాలు వివరించారు.

సాగుచేసే పంటనుబట్టి నీరు అవసరం

ముఖ్యంగా భూమి, సాగు చేసే పంటను బట్టి నీటి అవసరం ఏర్పడుతుంది. భూమిలో నిలువ ఉండే నీటి పరిమాణం, ఇంకే గుణం వేర్వేరుగా ఉంటుంది. ఉదాహరణకు బంకమట్టి నేలల్లో నీరు త్వరగా ఇంకదు. ఇటువంటి నేలల్లో పత్తి సాగు చేస్తారు. ఇసుక నేలల్లో త్వరగా నీరు ఇంకుతుంది. ఈ నేలల్లో పెసర, మొక్కజొన్న, వేరుశనగ వంటి పంటలు సాగు చేస్తారు. నీటి నిల్వ సామర్థ్యం బంక మట్టి నేలల్లో రెండు రేట్లు అదనంగా ఉంటుంది. కాబట్టి బంకమట్టి నేలల్లో నీటి తడులు ఎక్కువ మోతాదు(దాదాపు 100–125 మి.మీ)లో తక్కువ సార్లు, ఇసుక నేలల్లో తక్కువ మోతాదు(దాదాపు 50 మి.లీ)లో ఎక్కువసార్లు ఇవ్వవలసి ఉంటుంది. ప్రతి తడికి ఇవ్వవలసిన నీటి మోతాదు ఎట్టి పరిస్థితుల్లోను నేల నీటి నిల్వ సామర్థ్యాన్ని మించకూడదు.

నీరు ఎప్పుడు పెట్టాలంటే..

పంటలకు నీరు ఎప్పుడు పెట్టాలనేది సాగు చేసే పంటరకం, కాలపరిమితి, పెరిగే దశలు, వేర్ల లోతుపై ఆధారపడి ఉంటుంది. ఒక్క చెరుకు పంటకు తప్ప అన్ని పంటలకు పూత దశ అత్యంత కీలకమైనది. ఈ దశలో పంట నీటి ఎద్దడికి గురైతే దిగుబడి 50శాతం కన్నా ఎక్కువ తగ్గిపోయే అవకాశముంటుంది. మొక్క చిన్న దశ, పరిపక్వ దశలో నీరు పెడితే లాభం కన్నా నష్టమే ఎక్కువ. పత్తి, వేరుశనగలో విత్తిన 21రోజుల వరకు నీటి ఎద్దడి ఉంటేనే పూత సమంగా, ఎక్కువగా వస్తుంది. పరిపక్వ దశలో నీరు ఎక్కువ పెడితే పంటలు వాలిపోవడం, పంటకాలం పెరగడం, గింజ నాణ్యత చెడిపోవడం జరుగుతుంది.

నీరు అవసరమయ్యే సున్నిత దశలు

వరిపంటలో పిలకలు పెట్టే దశ, వెన్ను అంకురార్పణ, చిరుపొట్ట, పూత, గింజ పాలుపోసుకునే దశలు కీలకమైనవి. వరికి 1000–2250 మి.మీ నీరు అవసరముంటుంది. మొక్కజొన్నలో పూత దశ నుంచి గింజ గట్టిపడేవరకు కీలకమైనవి. మొక్కజొన్న, జొన్న, వేరుశనగకు 400–600 మి.మీ నీరు అవసరముంటుంది. జొన్నలో చిరుపొట్ట, పూత దశ నుంచి గింజ పాలుపోసుకునే వరకు కీలకమైనవి. పొద్దుతిరుగుడులో మొగ్గతొడగడం, పువ్వు వికసించడం, గింజ కట్టే దశలు కీలకమైనవి. పెసర, మినుము, పొద్దుతిరుగుడుకు 300–450 మి.మీ నీరు అవసరం. మినుములో పూత, గింజ గట్టిపడే దశ, కందిలో పూత, గింజ తయారయ్యే దశ, పత్తిలో పూతదశ నుండి కాయలు తయ్యారయ్యేవరకు కీలకమైనవి.

నీటి సామర్థ్యం పెంచాలంటే..

లోతు తక్కువగా ఉండే ఎర్రచెక్క నేలల్లో, అడుగును గట్టి పోర ఉన్న నేలల్లో లోతుగా దుక్కి చేయడం వల్ల భూమి బాగా గుల్లబారి, వర్షపు నీరు భూమిలో ఇంకుతుంది. లోతు దుక్కివల్ల మెట్ట పంటల్లో 35–40 శాతం దిగుబడి పెరుగుతుంది. రైతులు సంఘాలుగా ఏర్పడి ఒక ప్రాంతంలో ఒకే పంట వేసేలా నిర్ణయం తీసుకోవాలి. సాగు చేసే పంటలకు ఏ పద్ధతిలో, ఎప్పుడు నీరు పెట్టాలనే దానిపై అవగాహన కల్గి ఉండాలి. నీటి రసాయనిక లక్షణాలు, భూసార లక్షణాలను బట్టి పంటలు ఎంపిక చేసుకుని, ఏ ఏ దశల్లో నీరు పెడితే దిగుబడి వస్తుందో తెలుసుకుని సాగు చేయడం ఉత్తమం.



నీరు కడుతున్న రైతు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



అంబరాన్నంటిన కొత్త సంబరం

- ఆనందాల హోరు.. నృత్యాల జోరు
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంచిర్యాలఅర్బన్: నూతన సంవత్సర వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి ప్రజలు 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. మైకుల హోరుతో నృత్యాలు చేశారు. మహిళలు ఉదయం ఇంటి ముందర రంగులతో ఆకట్టుకునేలా ముగ్గులు వేశారు.

విశ్వనాథ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు..

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ ఛైర్మన్ సిరిపురం శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వసుంధర, కమిటీ సభ్యులు బోఢ ధర్మేందర్, ఈవో వేణు గోపాల్ ఉన్నారు.

నస్పూర్: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీరాంపూర్, నస్పూర్, సీసీసీలతో పాటు గ్రామాల్లోనూ అర్ధరాత్రి 2018కి ప్రజలు స్వాగతం పలికారు. కాలనీ, కార్మిక వాడల్లో మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. శ్రీరాంపూర్ అల్లూరి సీతారామరాజు నగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల హెచ్‌ఎం పెట్టం మల్లేష్, కరస్పాండెంట్ రేగళ్ళ ఉపేందర్‌తో కలసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



మంచిర్యాలఅర్బన్: ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న యువతులు



నస్పూర్: కేక్ కట్ చేసి కేరింతలు కొడుతున్న మహిళలు, చిన్నారులు



దండేపల్లి: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు

దండేపల్లిలో..

దండేపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశారు. మద్యం తాగిన వారు రోడ్డుపైకి రాకుండా జాగ్రత్తలు చేపట్టారు.

ఆలయాల్లో సందడి..

నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయాలతో పాటు గ్రామాల్లోని పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. అలాగే చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు.

జన్నారంలో..

జన్నారం: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు ఆదివారం రాత్రి కేక్ కట్ చేసి నృత్యాలతో హోరెత్తించారు. సోమవారం ఉదయం చిన్నారులు, యువకులు, పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. కలమడుగు వివేకానంద పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంఏ యాసీన్, కరస్పాండెంట్ సతీశ్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజన్న పాల్గొని కేక్ కట్ చేశారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేశారు. సంఘం నాయకులు జక్కుల సురేశ్, భాగ్యరావు, సంజీవ్ తదితరులున్నారు.

లక్సెట్టిపేట: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి నుంచే కేక్‌లు కట్ చేసి 2018కి స్వాగతం పలికారు. సోమవారం రాత్రి వరకూ సైతం నూతన సంవత్సర వాతావరణం కనిపించింది.



జన్నారం: కేక్ కట్ చేసి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

హాజీపూర్ మండలంలో..

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి కేక్ కట్ చేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డీజే సౌండ్ సిస్టమ్స్‌తో డ్యాన్స్‌లు చేస్తూ ఖుషీగా గడిపారు. తెల్లవార్లు మహిళలు ఇళ్ల లోగిళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు.

ఎమ్మెల్యే నివాసంలో..



బెటాలియన్‌లో చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న కమాండెంట్

ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసంలో మండల నాయకులు కొత్త సంవత్సర వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే చేత కేక్ కట్ చేయించారు. పుష్పగుచ్చాలు అందజేసి శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొమ్మాటి సత్తయ్య, సర్పంచ్ జాడి సత్యం, నాయకులు బేర పోశం, బేతు రమాదేవి పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గుడిపేట గోవింద క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.

బెటాలియన్‌లో సంబరాలు..

గుడిపేట ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ దంపతులు మూర్తి– భారతీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి కేక్, చాకోలెట్స్ పంపిణీ చేశారు. వేడుకల్లో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కందకం పూడ్చరూ..



నస్పూర్: శ్రీరాంపూర్ ప్రగతిమైదానం చుట్టూ, రోడ్డు పక్కన టెలికాం వైర్ల కోసం కందకాలు తవ్వి పూర్తిగా మట్టి నింపకుండానే వదిలేశారు. రెండేళ్ల క్రితం ఓ టెలికాం సంస్థ వారు రోడ్డు పక్కన తవ్వి వదిలేశారు. మూడు నెలల క్రితం మరో టెలికాం సంస్థ వారు కందకాలు తీసి మట్టి నింపకుండా వదిలివేశారు. దీంతో రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. వాహనదారులు ఈరోడ్డుపై ప్రయాణించాలంటే భయపడుతున్నారు. సమస్యపై శ్రీరాంపూర్ జీఎం, సర్పంచ్‌లకు తెలిపినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

ఆకట్టుకున్న విజ్ఞానమేళ



విద్యార్థులు తయారు చేసిన వస్తువులు, ప్రదర్శనలను తిలకిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

జన్నారం: మండలంలోని రేండ్లగూడలో స్లేట్ హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విజ్ఞానమేళ ఆకట్టుకుంది. విద్యార్థులు వివిధ రకాల వస్తువులు తయారు చేసి వాటి గురించి వివరించారు. సైకిల్ నడిచే విధానం, వర్మీ కంపోస్టు, శరీర భాగాలు పని చేసే విధానం, సుమారు 50 రకాల వస్తువులు తయారు చేసి వాటి గురించి విశదీకరించారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, లక్సెట్టిపేట్ సీఐ ప్రతాప్, ఎంఈవో విజయ్‌కుమార్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి, తదితరులు విజ్ఞాన ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, నిర్వాహకులు సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని సాయికుంటలో వోకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతకాల శిబిరం మూడో రోజుకు చేరుకుంది. సోమవారం విద్యార్థులు సాయి కుంటవాసులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రాం అధికారి శ్రీదేవి, సభ్యులు ఇంద్రజ, పోరెడ్డి సతీష్, రాజేశ్, అజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

దండేపల్లి: సత్యసాయి సేవా సమితి లక్సెట్టిపేట వారి ఆధ్వర్యంలో మండలంలోని గూడెం ఒడ్డెర కాలనీలో 25 మంది నిరుపేద వృద్ధులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి యూత్ కోఆర్డినేటర్ వై.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ, సేవా, క్షమా గుణాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు శ్రీరామమూర్తి, రవీందర్, అంజన్న, లింగమూర్తి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన దుప్పట్లతో మహిళలు

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మేళా

- ఉమ్మడి జిల్లాలో 29 కేంద్రాలు
- బీఎస్ఎన్ఎల్ జీఎం నాగిరెడ్డి


మాట్లాడుతున్న జీఎం నాగిరెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 2 నుంచి 6 వరకు బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్‌కార్డు మేళా నిర్వహిస్తున్నట్లు జనరల్ మేనేజర్ ఎస్ నాగిరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో 29 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 429 ప్లాన్‌తో అన్ని నెట్‌వర్క్‌లకు ఉచిత కాల్స్, రోజుకు 1 జీబీ డాటా అందించబడుతుందని, ఈ ప్లాన్ 84 రోజుల పాటు వర్తిస్తుందన్నారు. రూ.49కే ల్యాండ్‌లైన్ కనెక్షన్ ఇవ్వబడుతుందని, ల్యాండ్‌లైన్ సౌకర్యం ఉన్న వారికి ప్రతి ఆదివారం ఉచిత కాల్ సౌకర్యం, ప్రతి రోజు రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు ఉచిత కాల్స్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. రూ.249తో బ్రాండ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని 35 మండలాల్లో ప్రస్తుతం 3జీ సేవలు అందించబడుతున్నాయని, 6 నెలల్లో అన్ని మండలాలలో 3జీ సేవలు అందించబడుతాయన్నారు. ఆగస్టు మాసం వరకు భైంసా, నిర్మల్‌లలో 4జీ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎస్‌డీఈ చంద్రశేఖర్, జేటీవో రవీందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

2018 క్యాలెండర్ ఆవిష్కరించిన విప్

మందమర్రి(చెన్నూర్): తెలంగాణ టీచర్స్ యూనియన్ 2018 క్యాలెండర్‌ను సోమవారం ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తన నివాసంలో ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కల్వ ల రాజగట్టయ్య, మోకెనపల్లి శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయు లు ఎదుర్కొంటున్న సమస్యలు విప్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని విప్ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, నిమ్మ రమేశ్, గాజుల శంకర్, ప్రశాంత్, శివ రామకృష్ణ, వెంకటస్వామి, లింగయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ముగిసిన టీ-20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు

- ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జట్ల విజయం



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటున్న కుమురంభీం ఆసిఫాబాద్ జట్టు క్రీడాకారుడు శ్రీను



మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటున్న ఆదిలాబాద్ జట్టు క్రీడాకారుడు లుక్‌మన్

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాజీపూర్ మండలంలోని గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ మైదానంలో నిర్వహిస్తున్న కాకా వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. సోమ వారం పోటీల్లో మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల జట్లు పాల్గొన్నాయి.

ఆదిలాబాద్ జిల్లా జట్టు విజయం

మొదటి సెషన్‌లో ఆదిలాబాద్-మంచిర్యాల జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన ఆదిలాబాద్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 156 పరుగు లు చేసింది. జట్టులో జైగణేశ్ 52, ఇర్ఫాన్‌అహ్మద్ 34, లుక్‌మాన్ 30 అత్యధికంగా పరుగులు చేశారు. 157 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన మంచిర్యాల జిల్లా జట్టు 9 వికెట్ల కోల్పోయి 136 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆదిలాబాద్ క్రీడాకారుడు లుక్‌మాన్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.

కుమురంభీం ఆసిఫాబాద్ జట్టు విజయం

ఖేల్

రెండవ సెషన్‌లో కుమురంభీం ఆసిఫాబాద్-నిర్మల్ జట్లు చివరి లీగ్ పోటీలో తలపడ్డాయి. మొదట కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జట్టు బ్యాటింగ్‌కు దిగగా 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. జట్టులో శ్రీను 64 బాళ్లల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి 105 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాట్స్‌మెన్ లడ్డు 59 పరుగులు చేశాడు. నిర్మల్ జట్టులోని యశ్వంత్‌రాజ్, సతీశ్, రాములు చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం 220 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నిర్మల్ జిల్లా జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 78 పరుగులు మాత్రమే చేసింది. కుమురంభీం ఆసిఫాబాద్‌లోని డబ్ల్యూ.వాసిమ్ 3, వాసిమ్ 2, ప్రణయ్ ఒక వికెట్లు తీసుకోగా జట్టు 141 పరుగుల భారీ విజయాన్ని దక్కించుకుంది. సెంచరీతో 105 పరుగులు చేసిన శ్రీనుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది. మ్యాచ్‌ల వివరాలు, స్కోర్ బోర్డు జాబితాలు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)కు పంపించారు.

జాతీయస్థాయి పోటీలకు రెఫరీగా చంద్రయ్య


ఎంపికైన చంద్రయ్య

నస్పూర్(మంచిర్యాల): హైదరాబాద్లో జరుగుతున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు మంచిర్యాలకు చెందిన గుడిపేట బెటాలియన్ యూనిట్ హాస్పిటల్‌లో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న కె.చంద్రయ్య ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాంచందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతనెల 31 నుంచి ఈనెల 5వరకు జరుగుతున్న 65వ సీనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు చంద్రయ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎంపికైనట్లు తెలిపారు. 2008లో అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ రెఫరీ డిప్లొమా టెస్ట్‌లో ఉత్తీర్ణులై వివిధ జాతీయ స్థాయి పోటీలకు రెఫరీగా వ్యవహరించారు. ఎంపికైన చంద్రయ్యను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అభినందించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్‌క్రైం: జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 22న మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అండర్ 14 బాలబాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు జనవరి 3 నుంచి 6 వరకు కర్ణాటకలోని బళ్లారిలో జరిగే జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొనన్నారు.

ఎంపికైన విద్యార్థులు వీరే..

అండర్ 14 బాలుర విభాగంలో మనికంఠ, శ్రీరామ్, బాలికల విభాగంలో అనుష్క, మీనాక్షి, లహరీ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మెర్లీన్ బోస్, ప్రిన్స్‌పాల్ మీనీ మేరీ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను టెన్నీస్‌బాల్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, పీడీ, తిరుపతి, పీఈటీ కిరణ్ ప్రసాద్, తదితరులు అభినందించారు.

వణికిస్తున్న చలిపులి


మంటలను కాగుతున్న యువకులు

కెరమెరి(ఆసిఫాబాద్): గత వారం రోజుల నుంచి చలి వణికిస్తోంది. దీనికి తోడు ఈదురుగాలులు వీస్తుండడంతో జనం బెంబెలెత్తిపోతున్నారు. పగలంతా చల్లటి గాలులు వీస్తున్నాయి. జిల్లాలో ఎక్కడ చూసినా పగలు కూడా స్వెటర్లు ధరించే కనబడుతున్నారు. కెరమెరి మండలానికి చుట్టూ ఎత్తైన గుట్టలు, అభయరాణ్యం ఉండడంతో సమీపంలో పడమరన కేస్లాగూడ ప్రాజెక్టు, తూర్పున కుమురంభీం ప్రాజెక్టు ఉండడంతో రెండువైపుల నుంచి చల్లటి గాలులు వీస్తున్నాయి. ఉదయం 9 గంటల తర్వాత కూడా జనం ఇళ్లబయట నుంచి వెళ్లలేక పోతున్నారు. చలి కారణంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు కూడా మండల కేంద్రానికి రావడం తగ్గింది. ఇక సాయంత్రం, ఉదయం సమయాల్లో కూడళ్ల వద్ద, జనసమూహాల్లో చలిమంటలు కాగుతున్నారు. ఉష్ణోగ్రతలు 3.5 డిగ్రీ సెల్సియస్‌గా నమోదు కావడంతో ప్రజలు గజగజా వణుకుతున్నారు.

బాసర ఆలయంలో భక్తుల సందడి


అమ్మవారి దర్శనానికి క్యూలైన్‌లో ఉన్న భక్తులు

భైంసా(బాసర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారిని సోమవారం భక్తులు అధికసంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా పవిత్ర గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు నదితీరాన ఉన్న సూరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం కావడంతో మనరాష్ట్రం నుంచి కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం



మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..

ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనులకు కిలోకు రూ.140

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

సమస్యలతో 'రణం'

- జంగుబాయి పుణ్యక్షేత్రంలో కనీస సౌకర్యాలు కరువు
- రాళ్ల బాటే శరణ్యం..
- టొప్లకసలో ఇంకిపోయిన నీరు
- కనిపించని మరుగుదొడ్లు, సత్రాలు
- విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు
- పట్టించుకోని తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు
- నెల రోజుల ఉత్సవాలపై నిర్లక్ష్యం!

దక్షిణభారత దేశంలోని మొట్టమొదటి అతిపెద్ద ఆదివాసీ జాతర జంగుబాయి క్షేత్రంలో జరుగుతుంది. పుష్యమాసం నుంచి ప్రారంభమై నెల రోజులపాటు నిరాటంకంగా కొనసాగే ఉత్సవానికి ఆరు రాష్ట్రాలకు చెందిన ఆదివాసీలు వచ్చి తమతమ మొక్కులు తీర్చుకుంటారు. తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాల పాలనలో జంగుబాయి క్షేత్రం ఉన్నా సౌకర్యాలు మాత్రం మచ్చుకైనా కాన రావడం లేదు. ఉండేందుకు సత్రాలు లేక.. నడిచేందుకు రోడ్డు లేక.. తాగేందుకు మంచినీరు లేక కలుషిత నీటినే తాగుతూ దేవుడిపై భారం మోపుతున్నారు ఆదివాసీలు. వందల సంవత్సరాల చరిత్రగల ఆ పుణ్యక్షేత్రం సమస్యలతో 'రణం' చేస్తోంది.. జంగుబాయి పుణ్యక్షేత్రం సమస్యలపై కథనం!


మైసమ్మకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు


కెరమెరి(ఆసిఫాబాద్): కెరమెరి మండలం పరందోళి గ్రామ మంచాయతీలోని మహరాజ్ గూడ అడవుల్లో బస చేసిన జంగుబాయి వనక్షేత్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. కనీస సౌకర్యాలు జంగుబాయి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదరుర్కొంటున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ ఆలయంపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు చిన్నచూపు వహిస్తున్నాయి. ఇక్కడికి వచ్చే తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాష్ట్రాల ఆదివాసీ భక్తులు అవస్థలు పడుతున్నారు. జంగుబాయి క్షేత్రంలో వెట్టి, తుంరం, కొడప, రాయిసిడాం, సలాం, మరప, హెక్రకుంరం, మండాడి గోత్రాలకు చెందిన వేలాది మంది సమస్యల మధ్యే మొక్కులు చెల్లించుకుంటున్నారు. రెండేళ్ల క్రితం ఎంపీ నగేశ్ ఆలయానికి వెళ్లేందుకు కొద్ది దూరం సీసీ రోడ్డు వేయగా, 9 సోలార్ లైట్లను అందించారు. కానీ ఇప్పటికీ ఇంకా చాలా సమస్యలు భక్తులను వెంటాడుతున్నాయి.

ఎండిపోయిన టొప్లకస

జంగుబాయి సన్నిధిల్లో నీటి ఎద్దడి భక్తులను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. ఈ సంవత్సరం వర్షాలు అనుకున్న స్థాయిలో కురవక పోవడంతో జంగుబాయి టొప్లకస(వాగు) ఎండిపోయింది. రెండు కిలో మీటర్ల దూరంలోని మహరాజ్‌గూడ నుంచి ఎడ్లబండ్లపై డ్రమ్ముళ్లతో నీళ్లు తీసుకొచ్చి భక్తులు వంట, తాగునీరు, ఇతర అవసరాలకు వాడుకుంటున్నారు.

జంగుబాయి దర్శనం..

గుహలో బస చేసిన జంగుబాయి దర్శనానికి ముందు గిరిజన సంప్రదాయం, ఆచారవ్యవహారాల ప్రకారం టొప్లకస నీటితో కాళ్లు శుభ్రం చేసి అమ్మవారిని దర్శించుకోవాల్సి ఉంటుంది. కానీ టొప్లకసలో నీటికి బదులు రాళ్లు దర్శనమిస్తుండడంతో కాళ్లు కడుక్కోకుండానే జంగుబాయిని దర్శించుకోవాల్సి వస్తోంది. జాతర ప్రారంభమైన నేపథ్యంలో భారీ సంఖ్యలో కటోడాలు, మేళంలు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివస్తున్నారు. వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నారు.


నీరు లేక ఎండిపోయిన టొప్లకస


ఎడ్ల బండిపై నీళ్లు తీసుకవస్తున్న భక్తులు


జంగుబాయి క్షేత్రానికి వెళ్లే దారి..


ఇదే జంగుబయి గుహ

రాళ్లు, ముళ్లపైనే నడక..

భక్తులు జంగుబాయిని దర్శించుకునేందుకు కెరమెరి నుంచి అనార్‌పల్లి, పరంధోళి మీదుగా క్షేత్రానికి వెళ్తారు. సుమారు 40 కిలో మీటర్ల దూరంలో జంగుబాయి గుహ ఉంటుంది. ఉమ్రి వరకు తారు రోడ్డు ఉన్నా.. మరో 20 కిలో మీటర్లు కచ్చా రోడ్డు ఉండి, ఐదు కిలో మీటర్లు పూర్తిగా రాళ్లు రప్పలు, ముళ్లతో కూడుకున్న రోడ్డు ఉంటుంది. భక్తులు ఎలాంటి పాదరక్షలు ధరించకుండా కాలిబాటతో రావడం ఇక్కడి ఆచారం. పాదచారులతో పాటు వాహనదారులు ఈ దారివెంట వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. మరో వైపు శంకర్‌లొద్దిలో కొలువై ఉన్న శివశంకరుడి క్షేత్రమైన సిద్ధికస నుంచి కూడా జంగుబాయికి చేరుకోవచ్చు. అది పూర్తిగా అడవిలోని పిల్లదారి.

కనీస వసతులు కరువు..

సత్రాలు లేక వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ ఉండేందుకు ఇక్కడ ఇబ్బంది పడుతున్నారు. ఉన్న రెండు సత్రాలు ఒకటి మేళంతో నిండి పోతుంది. ఒక్కో రోజు పదేసి మేళాలు ఎడ్ల బండ్లపై వస్తున్నాయి. రెండు రోజులు గడపాల్సి ఉన్నా అది పూర్తిగా ఆరుబయటే. ప్రస్తుతం చలిలో సైతం వణుకుతూ ఆదివాసీలు మొక్కులు చెల్లించుకుంటున్నారు. శాశ్వత సత్రాలను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ సౌకర్యం లేక రాత్రి వేళ్లలో పూజా కార్యక్రమాలను దీపాల వెలుగులోనే ముగించేస్తున్నారు. మరుగుదొడ్లు లేక భక్తులు చెంబు చేతపట్టి అడవి బాట పడుతున్నారు. మహిళల బాధలు వర్ణనాతీతం.

ప్రత్యేక నిధి కేటాయించాలి..



జంగుబాయి ఆలయాభివృద్ధి కోసం ప్రత్యేక నిధిని కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్తం ప్రతి ఏటా రూ. 10 లక్షలు ఆలయ నిర్వహణ కోసం మంజూరు చేస్తున్నప్పటికీ ఇతర శాశ్వత నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేయడం లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలి.

- మరప బాజీరావు, జంగుబాయి ఆలయ కమిటీ చైర్మన్

తాగునీరు, సత్రాలు ఏర్పాటు చేయాలి



తాగునీటి కోసం చేతిపంపులు లేక దూరం నుంచి నీటిని తీసుకవచ్చి దాహార్తి తీర్చుతున్నాం. జంగుబాయి క్షేత్ర పరిసరాల్లో బోరింగు వేయాలి. ఉండేందుకు సత్రాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. అనేక మంది భక్తులు ఆరుబయటే చలిలో ఉంటున్నారు.

- కోవ దేవ్‌రావు, ఐటీడీఏ ఏటీడబ్ల్యూఏసీ డైరెక్టర్

- దర్శనీయ ప్రదేశాలెన్నో..
- జాగ్రత్తలు, నిబంధనలు పా
- శబరిమలైలో ప్లాస్టిక్ నిషేధ
- భక్తులకు ఉచిత అన్నదానం

భైంసా(ముథోల్): మండలకా
చేసుకున్న అయ్యప్ప స్వాము
కట్టుకుని శబరియాత్రకు సి
న్నారు. కేరళలోని శబరిమలై
మాలధారులు రైలు, బస్సు, ప్ర
ల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ద
ఆహ్లాదకరమైన వాతావరణం
ప్రదేశాలు ఆకట్టుకుంటున్నా
వింతలు, విశేషాలతో క
'శబరిదారి'పై 'సాక్షి' ప్రత్యే

ప్లాస్టిక్ నిషేధం...

కొన్నేళ్లుగా డిసెంబర్, జనవరి మాస
త్రకు వెళ్లే భక్తుల సంఖ్య కోట్లకు ద
గుట్ట ప్రాంతాల్లో పెద్దపాదం, చిన్న
మార్గాల్లో వెంట తినుబండారా
న్నారు. దారి పొడవునా ఇరుముడి
శరణుఘోష చెబుతూ నడిచి వెళ్లేవ
సమయంలో తమ వద్ద ఉన్న అ
కుంటారు. అల్పాహారాలన్నీ నూనెతో
దుస్తులకు అంటకుండా ప్లాస్టిక్ కవర్ల
కుంటున్నారు. చాలా మంది అల్పా
లేక తిరుగు ప్రయాణంలో అడవిలో
దట్టమైన దండకారణ్యంలో ఏనుగు
ఎలుగుబంట్లు నూనె పదార్థాలను
న్నాయి. ప్లాస్టిక్‌లో కట్టి ఉండడం
చనిపోతున్నాయని పర్యావరణ,
కేరళ కోర్టుకు వెళ్లారు. అక్కడి ప్రభుత
వెళ్లారు. అడవి జంతువులు ఎక్కు
కారణంతో అడవి మార్గాన పాదం
చాలని సూచించారు. కానీ అయ్య
రించిన వారంతా ఇలా ఇరుముడి ఎ
రని అందుకు నిషేధం సరికాదని
చూపించాలని తమిళనాడు, కర్నా
తెలంగాణ అయ్యప్పస్వామి
కోరాయి. దీంతో ఓ కమిటీని వేసి
చారు. ఇకపై శబరి యాత్రకు వచ్చేవా
రావద్దని నిషేధాజ్ఞలు జారీ చేశా

అడుగడుగునా సహాయ

శబరిమలైలో అడుగడుగునా సహా
లు ఏర్పాటు చేశారు. దారిపొడవు
సర వైద్యశిబిరాలు, సేద తీరేందుక
భవనాలు, మరుగుదొడ్లు, స్నానఘ
పడుకునేందుకు పెద్ద పెద్ద హాల్
చారు. ఒకేసారి నడవలేనివారు వి

చిన్నపిల్లలు ఉంటే...

శబరి యాత్రలో పదేళ్ల వయస
అంతకంటే తక్కువ వయసుగల పిల్ల
కువెళ్తే స్వాములు తప్పనిసరిగా కొ
లు తీసుకోవాలి. పిల్లల జేబుల్లో
అడ్రస్ వివరాలు, ఫోన్ నంబర్ల
ఉంచాలి. ఆ ప్రాంతంలో అందరికీ
లా ఇంగ్లిష్‌లోనే రాయాలి. సాధ్యమై
పిల్లల చేతులకు వాచీలాగా తెల్ల

...టిస్తే యాత్ర శుభప్రదం

...ం

...ం

...లం దీక్ష పూర్తి ...లు ఇరుముడి ...ద్ధమవుతు ...కి వెళ్లేందుకు ...ప్రైవేటు ట్రావె ...వారి వెంట ..., ఆకర్షనీయ ...యి. ఎన్నో ...కూడిన ...క కథనం..


శబరి క్షేత్రంలో ఇరుముడితో అయ్యప్పస్వాములు


మైసూర్ రాజాప్యాలెస్


మైసూర్‌లోని చాముండేశ్వరి ఆలయం




ఇరుముడి ఎత్తుకుని కొండల్లో కాలినడకన వెళ్తున్న అయ్యప్పస్వాములు(ఫైల్)

శబరి దారిలో..

...లో శబరియా...ంది. భక్తులు ...పాదం నడిచి వెళ్లే ...లను తీసుకువెళ్త ...నెత్తిన పెట్టి స్వామి ...రు ఆకలవుతున్న ...ల పదార్థాలు తీసు ... తయారుచేస్తారని ...ల్లో వాటిని నింపు ...హారాలను మోయ ...నే పారేస్తున్నారు. ...లు, జీవరాసులు, ... తినేందుకు వస్తు ...తో వాటిని తిని ... జంతుప్రేమికులు ...త్వం దృష్టికి తీసుకు ...వగా చనిపోతున్న ...యాత్రను నిషేధిం ...ప్పస్వామి మాలధ ...ఎత్తుకుని నడిచివెళ్తా ... ఏదైనా మార్గం ...టక, ఆంధ్రప్రదేశ్, ...సేవా సంఘాలు ...ర్ణయం వెలువరిం ...వారు ప్లాస్టిక్ తీసుకు ...రు. మాలధారులు స్వామివారికి సమర్పించే ఇరుముడిలోనూ పూజ ద్రవ్యాలు ప్లాస్టిక్‌లో ప్యాకింగ్ చేయరాదని కమిటీ సభ్యులు సూచించారు. దీంతో పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్‌తో కాకుండా ఎకో ఫ్రెండ్లీ ఇరుముడి కిట్లు అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో శబరి యాత్రకు వెళ్లేస్వాములు ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించాలి. కేరళ రాష్ట్రంలో జామర్ల ద్వారా చెకింగ్ చేస్తున్నారు. దీంతో అక్కడ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించారు. ఎరిమెలి, పంబ, శబరిమలై ప్రాంతాల్లోనైతే పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం విధించారు. పంబా నదిలో స్నానాలు చేసిన స్వాములు షాంపులు, సబ్బులు వాడరాదని పాత దుస్తులు అందులో వేయరాదని చెబుతున్నారు.

...యం...

...య కేంద్రా...నా అత్యవ...సు విశ్రాంతి ...పు గదులు, ...లు నిర్మిం...శ్రాంతి తీసుకుంటూ మెల్లగా పాదయాత్రను ముందుకు తీసుకువెళ్లేలా బృంద సభ్యులు సహకరించి యాత్రను పరిపూర్ణం చేసుకోవాలి. శబరియాత్ర పొడవునా పుణ్యక్షేత్రాల్లో పాద యాత్ర మార్గాల్లో అయ్యప్ప సేవా సమితిలు అల్పాహారం, అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేశాయి. స్వాములు సద్వినియోగం చేసుకోవాలి.

...స్సు లేదా ...లను తీసు...న్ని జాగ్రత్త ...సంబంధిత ...ర్లను రాసి ...అర్థమయ్యే ...నంత మేర ...ని టేపును అతికించి పెద్దల ఫోన్ నంబర్లను రాయడం శ్రేయస్కరం. పిల్లలు భక్తుల రద్దీలో తప్పిపోయినా చేతి అతికించిన టేపుపై రాసి ఉన్న నెంబరుకు ఫోన్‌చేసే అవకాశం ఉంటుంది. అదేవిధంగా పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వారిని వెంట తీసుకెళ్లిన వారు కొన్ని మాత్రలను తీసుకెళ్లాలి. ప్రయాణంలో గాయాలైనా, ఇతర ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రథమ చికిత్స చేసేటట్లుగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వెంట తీసుకెళ్లాలి.

యాత్ర దారిలో దర్శనీయ స్థలాలు...

అయ్యప్ప మాలధారులు శబరి దారిలో కర్నూలు జిల్లాలోని నల్లమల అడవుల్లో ఉన్న శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకోవచ్చు. ఇక్కడే శ్రీశైలం పవర్ ప్రాజెక్టు ఉంది. మంత్రాలయం కూడా సమీపంలోని తుంగభద్ర నదీ తీరాన ఉంది. యాత్రికులు, మాలధారులు ఇక్కడ రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవచ్చు. అనంతపురం జిల్లాలో పుట్టపర్తి సత్యసాయిబాబా, చిత్తూరు జిల్లాలో కాణిపాకం, తిరుమల తిరుపతి దేవస్థానం దర్శించుకోవచ్చు. తమిళనాడు రాష్ట్రంలో కృష్ణగిరి జిల్లాలో భవాని ఆలయం ఉంది. సుప్రసిద్ధక్షేత్రాలైన పలని ఇక్కడే ఉంది. ఇదేదారిలో గురువయ్యూర్, మురుడేశ్వర్, ధర్మస్థలి ఆలయాలను దర్శించుకోవచ్చు.

కేరళరాష్ట్రంలో...

కేరళకు చేరుకున్న అయ్యప్పస్వాములు అక్కడి ప్రకృతి అందాలను తిలకించవచ్చు. పచ్చని పంట పొలాల మధ్య తీగలు అల్లుకున్నట్లు ఉన్న పల్లెలు, నీటి సోయగాలు, కొండల మధ్య చూడముచ్చటగా ఉన్న జనావాసాలను చూడవచ్చు. ఎరుమెలి చేరుకున్న స్వాములు దర్గా నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. అయ్యప్పస్వాములు దర్గా పక్కనే ఉన్న వావర్‌స్వామిని దర్శించుకుని పతనంతిట్ట జిల్లాలో కొలువైన అయ్యప్పస్వామి సన్నిధానానికి వెళ్తారు. పశ్చిమ కనుమల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో శబరిమలై సన్నిధానం ఉంది. పెద్ద పెద్ద కొండల మధ్య ఉన్న అయ్యప్పస్వామిని పెద్దపాదంలో దర్శించుకునేందుకు స్వాములు ఆసక్తి చూపుతుంటారు. పెద్దపాదం అనేది ఎత్తయిన కొండల మధ్య దట్టమైన అడవుల మధ్యలోంచి వెళ్లాలి. ఈ మార్గంలో అలుదా నది ప్రవహిస్తోంది. అయ్యప్ప స్వాముల యాత్ర పెర్యానపట్టం, చెర్యానపట్టం అనే ప్రాంతాల మీదుగా పవిత్ర పుణ్యనది అయిన పంబకు చేరుకుంటుంది. అయ్యప్ప సన్నిధానానికి 8 కిలోమీటర్ల దూరంలో ప్రవహిస్తున్న పంబ నదిలో దీక్షాపరులు స్నానం చేస్తారు. ఆ తర్వాత 8 కిలోమీటర్లు చిన్నపాదం వరకు నడిచి సన్నిధానానికి చేరుకుంటారు. సన్నిదానంలో 18 బంగారు మెట్లపై అయ్యప్పస్వామి పానవట్టంపై కూర్చున్న భంగిమలో దర్శనమిస్తారు. స్వామి కూర్చున్న తీరు శివలింగాన్ని తలపిస్తుందని, వంపుతిరిగిన ఎడమచేయి మోహిని అవతారాన్ని తలపిస్తుందని భక్తులు భావిస్తారు. 41 రోజులు దీక్ష తీసుకుని ఇరుముడితో వెళ్లిన అయ్యప్పమాలధారులకు 18 బంగారుమెట్లపై నుంచి వెళ్లి స్వామివారిని దర్శించుకునేందుకు అనుమతి ఇస్తారు. సాధారణ భక్తులకు సిమెంట్ మెట్లపై నుంచి అనుమతి ఇస్తారు.

జాగ్రత్తలు ఇవి..

- శబరికి వెళ్లే స్వాములు పూర్తిగా వివరాలు తెలిసిన గురుస్వాములతో కలిసి ఉండాలి.
- ఇరుముడితో ఒక జత దుస్తులు తీసుకెళ్లాలి. అదనపు సామగ్రి తీసుకెళ్లవద్దు.
- పెద్దపాదంలో పాదయాత్ర చేసేటప్పుడు రాత్రిపూట ఎక్కడపడితే అక్కడ విశ్రాంతి తీసుకోవడం మంచిది కాదు. పెద్దపాదంలో విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన షెడ్లలోనే స్వాములు సేదతీరాలి.
- పాదయాత్ర చేసే స్వాములు చేతిలో కర్ర, టార్చ్‌లైట్ వెంట ఉంచుకోవాలి. రాత్రి సమయంలో టార్చ్ సహాయంతో పాదయాత్ర చేయాలి. దొంగల విషయంలో మాలధారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.
- పూర్తి కండీషన్‌లో ఉన్న వాహనాన్ని ఎంచుకుని అనుభవం, నైపుణ్యం, లైసెన్సు ఉన్న డ్రైవర్లను తీసుకువెళ్లాలి. వాహనాలకు సంబంధించిన అన్నిపత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చూసుకోవాలి.
- యాత్ర స్వాములు వీలైనంత వరకు సమూహంగా ఉండే ప్రయత్నం చేయాలి.
- ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. మాత్రలను, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలి.
- పెద్దపాదం నడిచేవారు ఆరోగ్యం సహకరించక ముందుకు వెళ్లలేమని అనుకుంటే అయ్యప్ప సన్నిధానానికి తీసుకు వెళ్లేందుకు డోలి(పల్లకి) సేవకులు సిద్ధంగా ఉంటారు. ఈ డోలిలో ఒక్కో మనిషికి రూ.1000 నుంచి రూ. 1500 తీసుకుని ఇందులో తీసుకువెళ్తారు. మార్గమధ్యంలో మెడికేట్ వాటర్ మాత్రమే తాగాలి. అక్కడి ప్రభుత్వం మెడికేట్ వాటర్‌తోపాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. వర్షం కురిస్తే స్వాములు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎకో ఫ్రెండ్లీ ఇరుముడి సెట్లు తీసుకెళ్లాలి



కేరళలో ప్లాస్టిక్ నిషేధం ఉంది. గతానికి భిన్నంగా పూజాద్రవ్యాలను ప్లాస్టిక్‌లో తీసుకువెళ్లనీయడం లేదు. ఆలయమార్గాల్లో జామర్లను ఏర్పాటుచేసి ఇరుముడిని చెక్‌చేస్తున్నారు. అందులో ప్లాస్టిక్ సామగ్రి ఉంటే అనుమతి ఇవ్వడంలేదు. అందుకే స్వాముల కోసం పూర్తిగా ప్లాస్టిక్ లేకుండా ఎకోఫ్రెండ్లీ ఇరుముడి సెట్లను అందుబాటులో ఉంచాం. అయ్యప్పస్వాములకు శబరి యాత్రను పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగిరావాలని ఆ స్వామివారిని వేడుకుంటున్నాను.

- మంత్రి సాయినాథ్, భైంసా అయ్యప్ప ఆలయ గురుస్వామి



న్యూస్ బాక్స్

ప్రమోషన్ పత్రాలు అందజేత



ప్రమోషన్ పత్రాలు అందిస్తున్న జీఎం సుభాని

శ్రీరాంపూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్ డివిజన్‌లో 1044 మంది కార్మికులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్(ఎస్ఎల్పీ) పత్రాలను సోమవారం ఆర్కే న్యూటెక్ గనిపై జీఎం సుభాని అందజేశారు. ప్రతి ఉద్యోగికి ఏడేళ్లకోసారి ఈ పదోన్నతి లభిస్తుంది. ఎస్‌డీఎల్స్ ద్వారా బొగ్గుఉత్పత్తిని సాధించడంతో ఈ గని రికార్డు సృష్టించింది. ఇటీవల సింగరేణి డే సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో సీఎండీ చేతుల మీదుగా అధికారులు ప్రథమ బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం పీవీ సత్యనారాయణ, ఏజెంట్ జాన్‌ఆనంద్, గని మేనేజర్ వెంగళరావు, రక్షణాధికారి భిక్షమయ్య, పిట్ ఇంజనీర్ చారి, సంక్షేమాధికారి ప్రవీణ్‌సింగ్, అండర్ మేనేజర్లు లింగయ్య, శ్రీనివాస్‌రావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, నాయకులు వీరభద్రయ్య, కరుణాకర్, రాజు పాల్గొన్నారు.

ఎస్సార్పీ 3లో పదోన్నతులు

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఎస్సార్పీ 3 గని కార్మికులకు సోమవారం మేనేజర్ రమేశ్ ఎస్ఎల్పీ పత్రాలు అందించారు. పదోన్నతలు పొందిన కార్మికులు ఉత్పత్తి లక్ష్యాల్లో తమవంతు పాత్ర పోషించారన్నారు. ఈ వార్షిక సంవత్సరం నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలన్నారు. అధికారులు సతీశ్, మహేందర్, శ్రీధర్‌రావు, శంకరయ్య, వెంకటేశం, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పిట్ సెక్రెటరీ గోపె రాజయ్య పాల్గొన్నారు.

రెట్టింపు బాధ్యతలతో విధులు నిర్వర్తించాలి

రెబ్బెన(ఆసిఫాబాద్): ఎస్ఎల్‌పీ పదోన్నతులు పొందిన కార్మికులు రెట్టింపు బాధ్యతలతో విధులు నిర్వర్తించాలని కైరిగూడ ప్రాజెక్టు అధికారి మోహన్‌రెడ్డి, డోర్లి–1 ప్రాజెక్టు అధికారి కొండయ్య అన్నారు. సోమవారం ఆయా గనుల్లో ఎస్ఎల్‌పీ పదోన్నతులు పొందిన కార్మికులకు పదో న్నతుల పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులతో కార్మికులకు బాధ్యతలు సైతం పెరుగుతాయన్నారు. ఆయా గనుల మేనేజర్లు శ్రీరమేష్, నారాయణ, సంక్షేమ అధికారులు వేణు, ప్రాజెక్టు ఇంజనీర్లు శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, చుక్కయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కాలు పోయినా కనికరం లేదు

- అనారోగ్య సమస్యలతో కాలు తొలగింపు
- అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఫలితం శూన్యం
- దీనావస్థలో కార్మికుడి కుటుంబం
- పట్టించుకోని యాజమాన్యం



మంచానికే పరిమితమైన రాజేశ్వర్‌రావు

రెబ్బెన(ఆసిఫాబాద్): కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని సింగరేణి యాజమాన్యం ఊదరగొడుతున్నా అనారోగ్య సమస్యలతో సతమతవుతున్న కార్మికులను మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. కార్మిక సంక్షేమం దేవుడెరుగు. ఏళ్ల తరబడి సంస్థ కోసం జీవితాన్ని దారబోసిన కార్మికులు అనారోగ్యాల పాలైతే సరైన న్యాయం జరగడంలేదు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకుని నెలల తరబడిగా ఎదురుచూస్తున్నారు. అటు అన్‌ఫిట్ కాక అటూ విధులు నిర్వహించే సత్తువ లేక కార్మికులు నరకయాతన అనుభవిస్తున్నారు. నెలల తరబడి విధులకు దూరమై జీతం లేక కుటుంబాలను పోషించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

కాలు తొలగించినా పట్టింపులేదు

బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి–1 ఓసీపీలో ఈపీ మెకానిక్‌గా విధులు నిర్వహిస్తున్న పొట్లపల్లి వెంకట రాజేశ్వర్‌రావు 1988లో విధుల్లో చేరా రు. ఆయనకు భార్య అండాలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2010 వరకు సంతో షంగా విధులు నిర్వహిస్తూ కుటుంబానికి ఎ లాంటి కష్టం లేకుండా చూసుకున్నాడు. 2010 లో మొదటిసారిగా పక్షవాతం రావటంతో సకాలంలో వైద్యం అందించడంతో ఆరోగ్యం కుదుటపడింది. 2014లో గుండె, కిడ్నీలకు సరఫరా అయ్యే నరాల్లో సమస్యలు తలెత్తడంతో రెండు స్టంట్స్ వేశారు. మొదటి సారిగా మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకోగా మెడికల్ బోర్డు రాజేశ్వర్ రావును పరిక్షించి ఫిట్ ఇచ్చారు. దాంతో చేసేదేమి లేక అనారోగ్య సమస్యలతోనే విధులకు హాజరవుతూ వచ్చా డు. పక్షవాతం మూలంగా కుడికాలి నరాలు దెబ్బతిని క్రమక్రమంగా రక్త ప్రసరణ నిలిచి పోవడంతో గత మార్చిలో కాలు తొలగించారు. సింగరేణి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి కాలును తొలగించినా ప్రత్యేక లీవు మంజూరు చేయలేదు. దీంతో 8నెలలుగా జీతం లేక కుటుంబ పోషణ దినదిన గండంగా మారింది. విధులు నిర్వహించే సత్తాలేకపోవటంతో గత మేలో మెడికల్ బోర్డుకు అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.జూన్‌లో బోర్డుకు రెఫర్ చేసినా ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేకపోవటంతో ఆందోళన చెందుతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్‌ఫిట్ చేయాలని ప్రాదేయపడుతున్నాడు.

అప్పుచేసి కుటుంబాన్ని పోషిస్తున్నా



గత 8నెలలుగా విధులకు వెళ్లకపోవటంతో చేతిలో చిల్లిగవ్వ లేదు. తెలిసిన వాళ్లు, బంధువుల వద్ద అప్పులు తెచ్చుకుని కుటుంబాన్ని పోషిస్తున్నా. 2010 నుంచి తీవ్ర అనారోగ్య సమస్యలతో నరకయాతన అనుభవిస్తున్నా. గత మార్చిలో కుడికాలు తొలగించినా కంపనీ అన్‌ఫిట్ చేయటంలేదు. పనిచేసే శక్తి లేక మంచానికే పరిమితమయ్యా. అధికారులు మానవత్వంతో ఆలోచించి మెడికల్ అన్‌ఫిట్ చేయాలి.

- రాజేశ్వర్‌రావు, డోర్లి-1 ఓసీపీ ఈపీ మెకానిక్

ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం



ఆర్కే6 గనిపై రిటైర్డ్ కార్మికులను సన్మానిస్తున్న మేనేజర్

శ్రీరాంపూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్ ఏరియాలోని పలు గనులపై ఉద్యోగ విరమణ చేసిన కార్మికులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఆర్కే 7 గనిలో అక్కల రాములు(కోల్‌కట్టర్), మేరుగు మల్లయ్య(జనరల్ మజ్దూర్), బొడ్డు మైసన్న(కోల్‌కట్టర్), గుంటి మల్లు(ఫీమేల్ మజ్దూర్) లను గని ఇంచార్జి మేనేజర్ లింగమూర్తి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గని డిప్యూటీ మేనేజర్లు సంపత్, వెంకటేశ్, పిట్ ఇంజనీర్లు రవీంద్ర, నగేశ్, సర్వే అధికారి రాజ్వేర్‌రావు, సంక్షేమాధికారి శివకుమార్, పిట్ సెక్రెటరీ నోముల మొండయ్య పాల్గొన్నారు.

ఆర్కే 6 గనిలో..

ఆర్కే 6 గనిలో ముద్దసాని రాములు(కోల్‌కట్టర్), బానోత్ చందు(ట్రామర్), టకారి చిన్నన్న(లైన్‌మెన్), మంచెట్టి ఎర్రయ్య(పంపు ఆపరేటర్), బండారి చంద్రమౌళి, మాడ లింగారెడ్డి, దారపు ఎల్లయ్య, పొడాల వీరమల్లు, జగ్గు పోశం, షాడ తిరుపతయ్య(సపోర్టుమెన్లు), మేకార్తి రామయ్య, ఇప్ప పెంటయ్య, మాసినేని రాయమల్లు, సిరపురం గురువయ్య, గంటపల్లి రాయమల్లు(జనరల్ మజ్దూర్)లను గని మేనేజర్ సత్యనారాయణ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గనిపై ఎస్ఎల్పీ ప్రమోషన్లు పొందిన కార్మికులకు పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో గని రక్షణాధికారి శ్రీనివాస్‌రావు, ఫిట్ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ రాందాస్, వెంటిలేషన్ అధికారి రాంనర్సయ్య, టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ మేడారపు సత్తయ్య, నాయకులు పానుగంటి సత్తయ్య, సీకొండ రాజయ్య, దొమ్మెటి పోశెట్టి, శేషగిరిరావు, ముక్కెర రమేశ్, చిలుముల రాయమల్లు, ఇండ్ల మల్లేశ్ పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ గ్రహీతకు అభినందనలు

శ్రీరాంపూర్(మంచిర్యాల): బెల్లంపల్లిలో డిసెంబర్ 29, 30 తేదీల్లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన సింగరేణి ఉద్యోగి సతీమణి గరిగే మాధవిని సోమవారం అధికారులు అభినందించారు. మాధవి భర్త శ్రీనివాస్ శ్రీరాంపూర్ ఎస్అండ్‌పీసీ డిపార్టుమెంట్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. మాధవి 400 మీటర్ల రిలే రేస్‌లో, వాకింగ్‌లో రెండు గోల్డ్‌మెడల్స్ సాధించింది. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో జీఎం సుభాని, ఎస్‌వోటూజీఎం పీవీ సత్యనారాయణ ఆమెను అభినందించారు. కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) జే చిత్తరంజన్‌కుమార్, డీజీఎం(సివిల్) శ్రీనివాస్‌రావు, ఏజీఎం ఫణి, పీఎం కిరణ్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, డీవైపీఎం తుకారాం, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ సీహెచ్ అశోక్, పిట్ సెక్రెటరీ రాళ్లబండి రాజన్న, పీఆర్‌ఏ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



గరిగే మాధవిని అభినందిస్తున్న జీఎం

డిసెంబర్ మాసంలో మెరుగైన ఉత్పత్తి

జనరల్ మేనేజర్ ఎం.రాఘవులు

మందమర్రి(చెన్నూర్): మందమర్రి ఏరియా డిసెంబర్ మాసంలో మెరుగైన ఉత్పత్తి సాధించిందని, కళ్యాణిఖని ఓపెన్‌కాస్టు వందశాతం మించి ఉత్పత్తి సాధించడం శుభాసూచకమని ఏరియా జనరల్ మేనేజర్ ఎం రాఘవులు అన్నారు. జీఎం కార్యాలయంలోని తన చాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. కేకే–1 గనిలో 18,786 టన్నుల ఉత్పత్తితో 111 శాతం, కేకే–5 గనిలో 20,934 టన్నుల ఉత్పత్తితో 103 శాతం, ఆర్‌కే1ఏ గనిలో 14,945 టన్నుల ఉత్పత్తితో 88 శాతం, కాసిపేట గనిలో 18,959 టన్నుల ఉత్పత్తితో 53 శాతం, శాంతిఖని గని 6,903 టన్నుల ఉత్పత్తితో 23 శాతం సాధించిందన్నారు గత నవంబర్‌తో పోలిస్తే కొంత ఉత్పత్తి మెరుగుపడిందన్నారు. ఏరియాలోని 5 భూగర్భ గనులకు నిర్ధేశించిన 1,31,100 టన్నుల బొగ్గు ఉత్పత్తికి 80,527 టన్నుల ఉత్పత్తితో 61 శాతం సాధించిదన్నారు. రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్టులో 1,18,918 టన్నుల ఉత్పత్తితో 50 శాతం, కళ్యాణిఖని ఓపెన్‌కాస్టులో 1,27,001 టన్నుల ఉత్పత్తితో 100 శాతం ఉత్పత్తి సాధించాయన్నారు. వందశాతం ఉత్పత్తి సాధించిన కేకే ఓసీ, కేకే–1, కేకే–5 గనుల అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కళ్యాణిఖని ఓపెన్‌కాస్టు ప్రాజెక్ట్ అధికారి రాంమూర్తి, ఎస్‌వోటూ జీఎం వెంకటేశ్వర్లు, ఐఈడీ రాజన్న. డీజీఎం పర్సనల్ గోవిందరాజు, డీజీఎం సివిల్ రాజశేఖర్, డీజీఎం వర్క్‌షాపు సుబ్రమణ్యం, పర్యావరణ అధికారి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఉత్పత్తి వివరాలు వెల్లడిస్తున్న జీఎం రాఘవులు

బెల్లంపల్లి ఏరియాకు ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న జీఎం రవిశంకర్

రెబ్బెన(ఆసిఫాబాద్): బెల్లంపల్లి ఏరియాకు ఉజ్వల భవిష్యత్ రాబోతుందని ఏరియా జనరల్ మేనేజర్ కే.రవిశంకర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో 6,70,000 టన్నులకు 6,00,631 టన్నులతో 90 శాతం ఉత్పత్తి సాధించామన్నారు. ఉత్పాదకతలో 104 శాతంతో కొనసాగుతున్నామన్నారు. గడిచిన అక్టోబర్ వరకు రూ.402 కోట్ల లాభాలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈనెలాఖరు లోగా సీహెచ్‌పీని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సమావేశంలో డీవైపీఎంలు సుదర్శన్, రాజేశ్వర్, రామశాస్త్రీ, ఐఈడీ యోహాన్ పాల్గొన్నారు.

నల్లనేలలలో నయా జోష్

సింగరేణివ్యాప్తంగా నూతన సంవత్సరం(2018) వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గనులు, కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేశారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా లోని వివిధ గనులు, కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌లు కట్ చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు. జీఎం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏరియా జీఎం కేవీ రమణమూర్తి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న జీఎం, కార్యాలయ సిబ్బంది

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన(కుమురంభీం జిల్లా): బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి–1 ఓసీపీలో ప్రాజెక్టు అధికారి కొండయ్యతో పాటు అధికారులు, కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇన్‌చార్జి మేనేజర్ నారాయణ, సంక్షేమాధికారి వేణు, ఇంజనీర్లు జ్ఞానేశ్వర్, చుక్కయ్య, వేణుగోపాల్, సర్వే అధికారి శెట్టి, డిప్యూటీ మేనేజర్ సునీల్, సౌరబ్ సుమన్ అదికారులు, కార్మికులు పాల్గొన్నారు.



డోర్లి-1 ఓసీపీలో కేక్ కట్ చేస్తున్న అధికారులు

రామగుండం-2 ఏరియాలో..

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): రామగుండం–2 ఏరియా పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టులో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు సైటాఫీస్‌లో ఆర్జీ–2 జీఎం విజయబాబు న్యూ ఇయర్ కేక్ కట్‌చేసి స్వీట్లను పంచిపెట్టారు. ప్రాజెక్టు అధికారి రమేష్, మేనేజర్ వెంకటయ్య, సేఫ్టీ అధికారి రాముడు, సంక్షేమాధికారి సునీల్ పాల్గొన్నారు.



ఓపీసీ-3 కేక్ కట్ చేస్తున్న జీఎం విజయబాబు

మణుగూరు ఏరియాలో..

మణుగూరు(భద్రాద్రి కొత్తగూడెం): మణుగూరు ఏరియాలోని జీఎం కార్యాలయంలో జీఎం సీహెచ్ నర్సింహారావు కేక్ కట్ చేశారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2017డిసెంబర్‌లో 113శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. మణుగూరు ఓసీలో ఫ్రీ వేబెన కోల్ సిస్టం పనులకు అనుమతులు వచ్చాయని, ఓసీకి ఫిబ్రవరి నెలాఖరులోగా మరో రెండు నూతన భారీ షావెల్స్ వస్తున్నాయన్నారు. ఎస్వోటు జీఎం ఎం సురేష్, పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, డీజీఎం సివిల్ సధాకర్, డీజీఎం ఐబీ బి రవి, డీజీఎం ఫైనాన్స్ వి రామారావు, ఏఎస్‌వో కారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో..



కేక్ కట్ చేస్తున్న జీఎం సుభాని

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జీఎం సుభాని కేక్ కట్ చేసి శుభాకంక్షలు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం పీవీ సత్యనారాయణ, ఏజీఎం ఫణి, డీజీఎం(పర్సనల్) జే చిత్తరంజన్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పిట్ సెక్రెటరీ రాళ్లబండి రాజన్న పాల్గొన్నారు.

ఇల్లెందు ఏరియాలో..

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం): ఇల్లెందు ఏరియాలోని 21 ఇన్‌క్లైన్ భూగర్భ గనిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ కేక్ కట్‌చేసి కార్మికులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంటు బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



21 ఇంక్లైన్ గనిలో..

మందమర్రి ఏరియాలో..



కేక్ కట్ చేస్తున్న జీఎం రాఘవులు

మందమర్రి(మంచిర్యాల జిల్లా): మందమర్రి ఏరియాలోని సివిల్ కార్యాలయంలో ఏరియా జీఎం రాఘవులు కేక్‌కట్ చేసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రాజశేఖర్, ఈఈ జయప్రకాష్‌రెడ్డి, సూపర్‌వైజరు రాం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'సేవ్ సింగరేణి-సేవ్ వర్కర్స్' ఉద్యమం..

ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా):

కార్మిక సమస్యల పరిష్కారానికి 'సేవ్ సింగరేణి–సేవ్ వర్కర్స్' పేరుతో జనవరి నుంచి జూన్ వరకు దశలవారీగా పోరాటం చేయనున్నట్లు ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీలోని నాయకులు రెండు బృందాలుగా ఏర్పడి అన్ని గనులు, ఓసీపీల లో పర్యటించి గనుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుంటారని ఆయన వివరించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి టీబీజీకేఎస్ గెలిచినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఇప్పటికీ రక్షణ సమావేశాలు జరగకపోవడంతో కార్మికులు ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని పేర్కొన్నారు. 2016 అక్టోబర్ 6వ తేదిన, 2017 సెప్టెంబర్ 27వ తేదిన ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, కానీ వాటిని నెరవేర్చడంలో యూనియన్, పార్టీ, యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంత జరుగుతున్నా టీబీజీకేఎస్ నాయకులు కనీసం కేసీఆర్‌ను అడిగే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. ప్రారంభించబోయే కొత్త బొగ్గు గనుల్లో కార్మికుల వారసులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బడికెల రాజలింగం, ఎస్.నర్సింహారెడ్డి, గుమ్మడి కుమారస్వామి, పి.ధర్మపురి, సదానందం, బర్ల మనోహర్, వంగల విజయమోహన్, సాగర్, జగన్, వెంకటేశ్వర్లు, గుండేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థలకు సరిపడా బొగ్గు సరఫరా చేస్తాం

సీఎండీ శ్రీధర్



సింగరేణి(కొత్తగూడెం)/కోల్‌బెల్ట్ (భూపాలపల్లి జిల్లా) జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును నిరంతరాయంగా సరఫరా చేసేందుకు సింగరేణి సిద్ధంగా ఉందని సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడచిన 9 మాసాల్లో సింగరేణి సంస్థ ఉత్పత్తి, రవాణా, ఓవర్‌బర్డెన్లలో వృద్ధి రేటు సాధించిం దని హర్షం వ్యక్తం చేశారు. 2016 డిసెంబర్‌లో 427 లక్షల టన్నుల బొగ్గును రవాణాచేయగా, ఈఏడాది 9శాతం అదనంగా 467 లక్షల టన్ను ల బొగ్గును రవాణా చేసిందని తెలిపారు. 2016లో 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్‌ను తీసిన సంస్థ 2017లో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ వెలికితీసిందని వివరించారు. 9నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461లక్షల టన్నులు కాగా కంపెనీ 101 శాతంతో 467లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిపిందని తెలిపారు. డిసెంబర్ 27వ తేదీన ఈ ఆర్థిక సంవత్సరంలో సరికొత్త రికార్డ్‌గా కంపెనీలో ఒక్కరోజులో 2లక్షల 12వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2లక్షల 16 వేల టన్నుల బొగ్గు రవాణా రవాణా జరిపినట్లు వివరించారు. బొగ్గు ఉత్పత్తికి అధికారులు, కార్మి కులు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలి

డైరెక్టర్(ఆపరేషన్స్) చంద్రశేఖర్



మాట్లాడుతున్న డైరెక్టర్ చంద్రశేఖర్

సింగరేణి(కొత్తగూడెం): ప్రస్తుత పోటీ ప్రపంచంలో సింగరేణి నిలదొక్కుకోవాలంటే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఏరియాలోని పీవీకే గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈఅండ్ఎం డైరెక్టర్ సలాకుల శంకర్‌తో కలిసి మాట్లాడారు. ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉంటూ, రక్షణ చర్య లు పాటించాలన్నారు. పీవీకే–5బీ గనిలో ఇటీవల ప్రవేశపెట్టిన మూడు ఎల్‌హెచ్‌డీలను వినియోగించి ఉత్పత్తిశాతాన్ని పెంచాలని కోరారు. అనంతరం ఏరియాలలోని భూగర్భ గనుల పనితీరును ఆయన పర్యవేక్షించారు. కార్పొరేట్ జీఎం రుష్యేంద్రుడు, టీవీరావు, ఏరియా జీఎం కేవీ రమణమూర్తి, ఏజీఎం సత్యనారాయణ, ఏజెంట్లు భైద్య, జీపీరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ తివారి, డీజీఎం ఐఈ జ్యోతి, వీకే–7 మేనేజర్ కనకయ్య, పీవీకే–5బీ మేనేజర్ శ్రీనాథ్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
హలో
ఏషియన్ శ్రీనివాస –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
లక్ష్మి – ఒక్క క్షణం
మయూరి – 2 కంట్రీస్
తిరుమల(స్క్రీన్–1)(సీసీ)–
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
దేవి(స్క్రీన్–2)(సీసీ) –
హలో



సాక్షి మంచిర్యాల
మంగళవారం | జనవరి | 2 | 2018



నారు తీస్తున్న కూలీలు

ఊపందుకున్న రబీ పనులు

దండేపల్లి: మండలంలో రబీ పనులు ఊపందుకున్నాయి. వ్యవసాయ మోటార్లు, గూడెం ఎత్తిపోతల కింద వరిసాగు చేస్తున్న రైతులు పొలాలను దున్ని నాట్లకు సిద్ధం చేస్తున్నారు. నార్లు ఎదిగిన వాళ్లు నాట్లు వేస్తున్నారు. పది రోజుల క్రితం ఎత్తిపోతల నీళ్లు విడుదల చేయడంతో రైతులు రబీ పనుల్లో లీనమయ్యారు. ఈ నేపథ్యంలో పొలాల్లో రైతులు బిజీగా కనిపిస్తున్నారు.

ఇళ్ల స్థలాలు సాధించే వరకు పోరాటం

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రామన్న



మాట్లాడుతున్న రామన్న

మంచిర్యాలక్రైం: పేదలకు ఇంటి స్థలాలు సాధించే వరకు భూ పోరాటం కొనసాగిస్తామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మేకల రామన్న(చంద్రన్న వర్గం) అన్నారు. మంచిర్యాల పట్టణంలోని 345 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం పేదలు గుడిసెలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములన్నీ కబ్జాలవుతున్నాయని ఆరోపించారు. అధికారులు రియల్టర్లకు కొమ్ము కాస్తున్నారని పేర్కొన్నారు. 345 సర్వే నెంబర్లో గుడిసేలేకున్న వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ భూ పోరాటానికి ఎంసీపీ జిల్లా అధ్యక్షుడు గజ్జి రమేష్, ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేష్ మద్దతు తెలిపారు. ఇందులో జాడి దేవరాజ్, సుధాకర్, పీవోడబ్ల్యూ నాయకురాలు రజిత, వజ్ర, వరలక్ష్మీ, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

మంచిర్యాలఅర్బన్: తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(టీయూటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు చేతులమీదుగా సోమవారం విడుదల చేశారు. పట్టణంలోని ఐబీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించడం, సీపీఎస్ విధానం రద్దుపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌రావ్, ప్రధాన కార్యదర్శి బన్న రవీందర్, దామోదర్, లక్ష్మిరాం, మల్లేషం, పత్తి సత్తయ్య, చిన్నయ్య, మురళీమోహన్, సత్యనారాయణరావ్, దుర్గయ్య పాల్గొన్నారు.



మంచిర్యాలఅర్బన్: టీయూటీఎఫ్ క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, నాయకులు



లక్సెట్టిపేట: క్యాలెండర్ విడుదల చేస్తున్న టీయూటీఎఫ్ సంఘం నాయకులు

లక్సెట్టిపేటలో..

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని ఐబీ ఆవరణలో టీయూటీఎఫ్ క్యాలెండర్ విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో సమస్యలపై పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో రవీందర్, సంఘం జిల్లా నాయకులు ప్రేంరావు, దిలీప్, రవి, చిన్నయ్య, గోవింద్, సత్తన్న, సోమ్లానాయక్, అనిల్, సంజీవ్ పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయ సంఘం..

మంచిర్యాలస్పోర్ట్స్: తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారి రాజేశంగౌడ్, సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిరంగి గోపాల్, గాజుల శ్రీనివాస్‌తో పాటు రాజమల్లు, రాంమోహన్, కృష్ణ, రవి, సుదర్శన్ తదితరులున్నారు.

మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

దండేపల్లి: స్థానిక పంచాయతీ కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల సత్యనారాయణ, జాబు సుగుణాకర్, ఎంప్లాయీస్, ప్రొఫెషనల్ అధ్యక్ష, కార్యదర్శులు అప్పాల మనోహర్, బొలిశెట్టి రమేష్, నాయకులు సత్యనారాయణ, కాంతరావ్, సత్తయ్య, రాజయ్య, కిషన్, గంగన్న, లింగారెడ్డి, లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులున్నారు.



దండేపల్లి: క్యాలెండర్ విడుదల చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి



రామాగౌడ్ మృతిపట్ల నివాళులర్పిస్తున్న నాయకులు

దండేపల్లి: ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని దండేపల్లి రైతు సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఖరీఫ్ లోటును తీర్చుకునేందుకు గూడెం ఎత్తిపోతల నీటిని అందించాలని కోరారు. సమావేశానికి ముందు మాజీ ఉపసర్పంచ్ రామగౌడ్ మృతి పట్ల నివాళులర్పించారు. సమావేశంలో సత్తయ్య, గంగన్న, మల్లేష్, తదితరులున్నారు.

చెప్పుడు మాటలతో అనర్థాలు

స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుబాబు

జన్నారం: చెప్పుడు మాటలు నమ్మి ఆవేశానికి లోనై హింసకు పాల్పడవద్దని స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుబాబు సూచించారు. మండలంలోని పుట్టిగూడ గిరిజన గ్రామంలో సోమవారం గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంయమనంతో సమస్యను పరిష్కరించుకోవాలే తప్పా హింస మార్గంలో వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. ఏదైన తెలిస్తే సంబంధిత అధికారులతో నిర్ధారణ చేసుకున్నాకే నిర్ణయించుకోవాలన్నారు. పోలీసులను ఆశ్రయించి ఏ సమస్య ఉన్న పరిష్కరించుకోవాలన్నారు. అవగాహన సదస్సులో సీఐలు ప్రతాప్, వేణుగోపాల్ ఉన్నారు.

అమర జవాన్లకు ఘన నివాళి

మంచిర్యాలటౌన్: జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా జిల్లా సీఆర్పీఎఫ్ శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఉగ్రదాడిలో అమరులైన భారత జవాన్లకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సోమవారం పట్టణంలోని ఐబీలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ ఘటనకు బాధ్యత వహించి, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమర జవాన్ల కుటుంబాలకు రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆర్వీఐ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిప్పకుర్తి మల్లేశ్, ప్రేమ్ జనతాదళ్ జిల్లా అధ్యక్షుడు సంతపూరి గంగాధర్, బీసీ సంఘం నాయకులు మామిడాల ప్రవీణ్, వడ్డేపల్లి మనోహర్ పాల్గొన్నారు.



పాకిస్తాన్ తీరును నిరసిస్తూ నోటికి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.



Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
   a) Annelida *b) Echinodermata*
   c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?

A. Nicotine and Pyrethroids.

iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative

A. Fruits and flowers

iv) Name the alkaloid which is used to prevent malaria.

A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt



BANK POs, Clerks Special Reasoning

C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4

3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4

(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S+
∴ U is the daughter of Y ⇒

Y
S —— U
\+ –

Y is the only child of D and D is married to X ⇒
D ⇔ X
Y

D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations

X ⇔ D —— P
(+) (–) (?)
Y
(?)
S —— U
(+) (–)

5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.

P ⇔ —— R
– + –
Q
⇒ P, R > Q

T is the daughter-in-law of S and S is eldest member of family.

S
⇔ T
\+ –

U is the father of only R and V. Therefore V got married to P.

U
\+
P ⇔ V R
\+ –
Q

U doesn't have any sibling means U should get married to T.

S
U ⇔ T
–
P ⇔ V R
– + –
Q

R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2

9) T is the grandmother of Q. ***Ans:*** 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

11) Both P and Q are younger than V ***Ans:*** 4

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరందాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.


కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరందాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి


రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



మంచిర్యాల | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

ఘనంగా ‘నూతన’ వేడుకలు



ఎమ్మెల్యే దివాకర్‌రావుకు కేక్ తినిపిస్తున్న టీఆర్‌ఎస్ బీసీ సెల్ నాయకులు



నేపాలీల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పలువురు టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఇంటికి వెళ్లి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాగె వెంకటేశ్వర్‌రావు, బీసీ సెల్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గొంగళ్ల శంకర్, నాయకులు పల్లె భూమేశ్, పానగంటి శ్రీనివాస్, ఎగ్గెన ఆగారావు, ఖాజామియా, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కౌన్సిలర్ కారుకూరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణ, బోరిగం రాజారం పాల్గొన్నారు. మంచిర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర సోమవారం తన నివాసంలో నేపాల్ నుంచి వచ్చి ఇక్కడ స్వెట్టర్లు అమ్ముతున్న వారి సమక్షంలో నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేశారు. యువతులు ఇళ్ల ముందు రంగవల్లులు వేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



జిల్లాకేంద్రంలోని ఓ కాలనీలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న చిన్నారులు



నూతన సంవత్సరం సందర్భంగా దేవుడిని ప్రార్థిస్తున్న యువతులు

న్యూ ఇయర్ వేడుకల్లో కలెక్టర్



ఆనంద నిలయంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్

మంచిర్యాలసిటీ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక విశ్వనాథ ఆలయంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ ఆర్‌వీకర్ణన్ తన తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి వెళ్లగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈసందర్భంగా కలెక్టర్ దంపతులను శాలువాలతో సన్మానించారు. అనంతరం శ్రీశ్రీనగర్‌లోని ఆనందనిలయానికి వెళ్లి అనాథపిల్లలు, వయోవృద్ధుల సమక్షంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిపురం శ్రీనివాస్, ఈవో వేణుగోపాల్, పాలకమండలి సభ్యుడు బోడ ధర్మేందర్, పాత అశోక్, అర్చకులు నరహరిశర్మ, భట్టాచార్య, బాలకృష్ణశర్మ పాల్గొన్నారు.



ఆలయంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్, కుటుంబసభ్యుల పూజలు

నేడు ప్రైవేటు ఆస్పత్రుల బంద్

మంచిర్యాలటౌన్: ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్థానంలో ఇండియన్ మెడికల్ కమిషన్ ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు జనవరి 2 మంగళవారం బంద్ నిర్వహిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

‘పొదుపుతో రైతులకు ధీమా’

మంచిర్యాలరూరల్(హాజీపూర్): పొదుపు ద్వారా రైతులకు ఇక ఎంతో ధీమా అని బీజేపీ సీనియర్ నాయకుడు, రైతు మార్గదర్శకుడు కేవీ ప్రతాప్ సూచించారు. భారతీయ రైతు సహకార పొదుపు పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం హాజీపూర్ మండలంలోని రాజేశ్వర్‌రావుపల్లె గ్రామంలో నర్సింగాపూర్, రాపల్లి, నంనూర్, గుడిపేట, కర్ణమామిడి, టీకానపల్లి గ్రామాలకు చెందిన రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కె.వి.ప్రతాప్ మాట్లాడుతూ భారతీయ రైతు సహకార పొదుపు పరపతి సంఘం ద్వారా మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘంగా ఏర్పడి నెలకు రూ. 200 చొప్పున పొదుపు చేస్తూ రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. సంఘ సభ్యులెవరికైనా రూ. 1.50 పైసల వడ్డీతో రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలపై యాసంగి సాగులో ఎరువుల వాడకం తగ్గించేలా చూస్తూ సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసుకునేలా చూస్తామన్నారు. రైతులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఏనుగు భూపతిరెడ్డి, సభ్యులు ఎనగందుల కృష్ణమూర్తి, మారు వెంకటరెడ్డి, హనుమాండ్ల శ్రీనివాస్, ఊట్నూరి రాజనర్సు, మెండు పర్వతాలు, బింగి లచ్చన్న, మంచికట్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి



ప్రసంగిస్తున్న మైనార్టీ సంక్షేమాధికారి శ్యామలదేవి

మైనార్టీ సంక్షేమాధికారి శ్యామలదేవి

మంచిర్యాలఅర్బన్: అట్టడగు వర్గాల మహిళలు, బాలికల చదువు కోసం పాఠశాలలను నెలకొల్పిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకుని మహిళలు ముందుకు సాగాలని మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శ్యామలదేవి పిలుపునిచ్చారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో మైనార్టీ గురుకుల(బాలికల) పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సావిత్రిబాయి ఆడపిల్లలు, మహిళలకోసం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోశ్, ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, డీటీఎఫ్ లక్సెట్టిపేట మండల బాధ్యులు నీలదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కౌసర్‌ఫాతిమా, శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, శ్రీపెల్లి బాపు, పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్‌లింగం, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి తార, పీవోడబ్ల్యూ నాయకురాలు మంగ, జ్యోతి పాల్గొన్నారు.

నా మాటలను వక్రీకరించారు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న

సాక్షి, ఆసిఫాబాద్: ఆదివాసీల ఉద్యమం వెనుక మాజీ మావోయిస్టులు ఉన్నారని తానెప్పుడూ అనలేదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. కావాలనే కొందరు తన మాటలను వక్రీకరించారని పేర్కొనారు. సోమవారం ఆయన ‘సాక్షి’తో మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి చెప్పిన మాటలను తాను చెబితే కొందరు వక్రీకరించారని అన్నారు. అల్లర్ల వెనుక మావోయిస్టులు ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం కానీ, తాను కానీ ఎక్కడా అనలేదని తెలిపారు. కావాలనే కొంతమంది తనపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఆసిఫాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో తాను డీజీపీ పేర్కొన్న విధంగా అలర్లను అదనుగా తీసుకుని అదృశ్య శక్తులు బలపడతాయనే విషయాన్ని చెప్పానే తప్ప ఆదివాసీ ఉద్యమానికి, మావోయిస్టులకు సంబంధం ఉందని చెప్పలేదని స్పష్టం చేశారు. ఆదివాసీల సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పరిష్కారం చూపుతుందన్నారు. చర్చల ద్వారానే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఏజెన్సీలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సమన్వయంతో మెలగాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తమకు విన్నవిస్తే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

హలో సాక్షి..
చెన్నూర్ (ఆర్‌సీ) : 87908 11433, చెన్నూర్‌రూరల్: 96661 54367, మందమర్రి: 81063 85108, జైపూర్: 85209 45664, రామకృష్ణాపూర్: 99892 36655 భీమారం: 9441166869, కోటపల్లి: 9014415943, మందమర్రి రూరల్: 9949703181

సాక్షి మంచిర్యాల
మంగళవారం | జనవరి | 2 | 2018

మన చెన్నూర్



సమస్యల తిష్ట

లంబడిపల్లిలో కనీస సౌకర్యాలు కరువు
- అధ్వానంగా రోడ్డు
- పట్టించుకోని అధికారులు



లంబడిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితి



పూడిక తీస్తున్న యువకులు

చెన్నూర్‌రూరల్: మండలంలోని లంబడిపల్లి గ్రామంలో సమస్యలు తిష్టవేశాయి. గ్రామంలో కనీస సౌకర్యాలు లేకుండా పోయాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో అన్ని సమస్యలే నెలకొన్నాయి. మొత్తం 162 కుటుంబాలకు గాను 600ల వరకు జనాభా ఉంది. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని నిర్మల్‌భారత్ అభియాన్ కింద ప్రతి ఇంటికి 2014లో మరుగుదొడ్డిని నిర్మించుకున్నారు. వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే గ్రామానికి రూ.5 లక్షల బహుమతి పారితోషికంగా ప్రకటిస్తామని, అప్పటి పీడీ గణేశ్ జాదవ్ సోషల్ ఆడిటింగ్‌కు లంబడిపల్లి గ్రామానికి వచ్చిన సమయంలో హామీ ఇచ్చారు. కానీ ఇంత వరకు పారితోషకం అందలేదు.

త్వరలో పంచాయతీగా ఏర్పాటు

తండాలను నూతన పంచాయతీలుగా చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ఇందులో లంబడిపల్లి కూడా త్వరలో నూతన పంచాయతీ కానుంది. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. గ్రామంలో తాగునీటి సౌకర్యార్థం రెండు బోరుబావులు ఉన్నాయి. కరెంట్ ఉంటేనే ఆ బోరు బావులు పని చేస్తాయి. గ్రామానికి వెళ్లే రోడ్డుపై కంకరతేలి అధ్వానంగా మారింది. రాత్రివేళ ద్విచక్రవాహనదారులు కింద పడిపోతున్నారు. గ్రామంలో మురుగుకాల్వలు లేవు. ఉన్న చోట పూడికలు తీయించకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరంతా రోడ్డుపై చేరడంతో దుర్వాసన వస్తోంది. వర్షాకాలంలో రోడ్లు మరీ అధ్వాన్నంగా మారుతున్నాయి. కాలు తీసి వేయలేని దుస్థితి. మండలంలో ఇంటింటికీ మొట్టమొదటి సారిగా మరుగుదొడ్లు నిర్మించుకోని ఆదర్శంగా నిలిచిన గ్రామాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని వాపోయారు. సమస్యలతో సతమతమవుతున్నా ఆవదేన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పట్టించుకోని గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



మాకు గతంలో మరుగుదొడ్డి ఉండేది కాదు. దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లం. కానీ ఉపాధిహామీ ద్వారా గ్రామంలో ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకున్నాం. గ్రామంలో సౌకర్యాలు లేవు. తాగునీరు సరిగా లేదు. మురుగుకాల్వలు లేవు. వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నాం. మా గ్రామంలో సౌకర్యాలు కల్పించాలి.

– పద్మ

ఇబ్బందులు పడుతున్నాం



గ్రామంలో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాం. వేసవిలో తాగునీటికి ఇబ్బంది. వర్షాకాలంలో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. మురుగుకాల్వలు సక్రమంగా లేవు. గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి.

– నగావత్ మహేశ్

మురుగుకాల్వలు నిర్మించండి



చెన్నూర్‌రూరల్: మండలంలోని తుర్కపల్లిలో గ్రామంలో చేతి పంపు వద్ద మురుగుకాల్వలు లేవు. చేతిపంపు నుంచి వచ్చే నీరంతా దాని చుట్టూ చేరి గుంతలా తయారైంది. దీంతో దోమలు వృద్ధి చెందడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మురుగుకాల్వలు నిర్మించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

నేతకాని గ్రామ కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

జైపూర్: తెలంగాణ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం నర్సింగాపూర్(ఎస్) గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు జుంబిడి రాజమల్లు ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాయిరి రాజేశ్, గౌరవ అధ్యక్షుడిగా పాయిరి రాయలింగు, ఉపాధ్యక్షుడిగా జుమ్మిడి సాయికుమార్, ప్రధానకార్యదర్శిగా చిన్న లింగయ్య, కార్యదర్శిగా లింగయ్య, కోశాధికారిగా పెద్దలింగయ్యతోపాటు యూత్ కమిటీ అధ్యక్షుడిగా దుర్గం రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా దుర్గం సరేశ్‌ను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు పొట్టాల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజేశ్, నాయకులు రామటెంకి రాజు, జాడి రవి, కుమ్మరి రాజ్‌కుమార్, మేడి శంకర్, మల్లేశ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పులు సవరించుకోవాలి

కోటపల్లి: భూ సర్వేలో రైతులు నమోదు చేసుకున్న వివరాలను పరిశీలించుకుని తప్పొప్పులను సవరించుకోవాలని వైస్ ఎంపీపీ గట్టు లక్ష్మణ్ గౌడ్ సూచించారు. భూ సర్వేలో ఇటీవల సర్వే పూర్తి చేయగా వాటిలో సవరించిన వివరాలను సోమవారం జీపీ కార్యాలయంలో అతికించినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో రైతులు తమ వివరాలను పరిశీలించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ దైలేష్, వీఆర్వో రవీందర్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఐకే1ఏ గనిపై.. క్యాలెండర్ ఆవిష్కరణ



జైపూర్: ఆవిష్కరిస్తున్న అధికారులు

జైపూర్: మండలంలోని ఇందారం1ఏ గనిపై సోమవారం 2018 క్యాలెండర్‌ను గనిపై ఐకే1ఏ ప్రాజెక్టు అధికారి రాజేశ్వర్‌రెడ్డి, గని మేనేజర్ ఓదెలు ఆవిష్కరించారు. కార్మికులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రక్షణాధికారి అజయ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ రమేశ్, ఫిట్ ఇంజినీర్ నజీర్‌అహ్మద్, మల్లేశ్, సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మందమర్రి: సింగరేణి నూతన క్యాలెండర్‌ను జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ రాఘవులు ఆవిష్కరించారు. కల్యాణిఖని ఓపెన్‌కాస్టు ప్రాజెక్ట్ అధికారి రామ్మూర్తి, ఎస్ఓటూ జీఎం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ గోవిందరాజు, డీజీఎం సివిల్ రాజశేఖర్, డీజీఎం సుబ్రమణ్యం, ఐఈడి రాజన్న తదితరులు ఉన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జైపూర్: మాదిగ రిజర్వేషన్ల సాధనలో భాగంగా నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్‌లో ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేగుంట గట్టయ్య కోరారు. ఈమేరకు సోమవారం చలో నాగార్జున సాగర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతులకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. చంద్రయ్య, వెంకటేశ్, సాయికుమార్, సంజీవ్, నరేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

12
మన చెన్నూర్
సాక్షి మంచిర్యాల
మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర




మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
హలో
ఏషియన్ శ్రీనివాస –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
లక్ష్మి – టైగర్ జిందా హై
మయూరి – విక్రం 10
తిరుమల(స్క్రీన్–1)(సీసీసీ)–
హలో
దేవి(స్క్రీన్–2)(సీసీసీ) –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)

ఘనంగా అయ్యప్ప మండల పూజ

రామకృష్ణాపూర్: పట్టణంలోని గణపతి దేవాలయంలో సోమవారం రాత్రి అయ్యప్ప మండల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా గణపతిపూజ, సహస్రనామార్చన, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వాములు కృష్ణమూర్తి, రంగాచారి, పూజారులు రాజేంద్రశర్మ, రామకృష్ణ, సురేష్, రవి, శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



పూజల్లో పాల్గొన్న అయ్యప్ప భక్తులు



అందంగా అలంకరించిన మెట్లు

ఘనంగా మహర్ విజయోత్సవం



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

కోటపల్లి: మండలంలోని బోరంపల్లిలో నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మహర్ విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కుల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా యూత్ నాయకుడు దుర్గం కృష్ణదాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా అవిష్కరించారు. జాడి సారయ్య, గొమాస రాజసమ్ములు, దుర్గం తిరుపతి పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ సరఫరాపై హర్షం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

మందమర్రిరూరల్: వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండలంలోని చిర్రకుంట గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వొడ్నాల కొమురయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసారు. నీలం శేఖర్, నేరెళ్ల మల్లేశ్, సున్నం శివ దుర్గం సాగర్ ఉన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు



మందమర్రి: కార్యకర్తకు కేక్ తినిపిస్తున్న ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు



కోటపల్లి: బహుమతులు అందజేస్తూ..



చెన్నూర్: ఎస్‌జీవీ పాఠశాల్లో కేక్‌కట్ చేస్తున్న ప్రిన్సిపాల్

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- 2017కు గుడ్‌బై 2018కి స్వాగతం
- రంగు రంగులతో ఇళ్ల ఎదుట మహిళలు ముగ్గులు

చెన్నూర్/జైపూర్/చెన్నూర్‌రూరల్/కోటపల్లి/మందమర్రిరూరల్/మందమర్రి: నూతన సంవత్సర వేడుక సంబురాలు అంబరాన్నంటాయి. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచే యువత, విద్యార్థులు కేక్‌కట్ చేశారు. డీజే పెట్టి డ్యాన్సులు చేశారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం వేకువజామున మహిళలు తమ ఇళ్ల ఎదుట రంగు, రంగుల ముగ్గులు వేశారు. చెన్నూర్ స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ కిశోర్, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, బెనర్జీ ఎస్‌జీవీ ఇంగ్లిష్ మీడియం పాఠశాల్లో విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ మేడ శ్రావణ్‌కుమార్ రెడ్డి కేక్ కట్‌చేశారు. జైపూర్ మండలంలో ఉదయం స్థానిక ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. చెన్నూర్ మండలంలోని కిష్టంపేటలోని వాగ్దేవి తెలుగు, ఇంగ్లిష్ మీడియం పాఠశాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్ జగన్‌మోహన్‌రెడ్డి, హెచ్‌ఎం భజన స్వతనారాయణ పాల్గొన్నారు. అంగ్రాజ్‌పల్లి, కిష్టంపేట, ఆస్నాద, కొమ్మెర, సోమనపల్లి, సుద్దాల గ్రామాల్లోతోపాటు కోటపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో కొత్త సంవత్సర వేడుకల సందడి కనిపించింది. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల్లో రంగు రంగుల ముగ్గులతో అలంకరణ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకన్న సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్వాయిపేట జీపీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలు జేక సునీత, రాజేశ్వరిలు ముగ్గులు పరిశీలించి గెలుపొందిన దుర్గం శ్రావణి, బుక్యా అంజలి, సంధ్యారాణి, వనజ, దుర్గం రాజేశ్వరికి బహుమతులు అందించారు. టీమాస్ మండల నాయకులు కావేరి రవి, డొబ్బల సమ్మయ్య, వెంకటి, మల్లేష్, శారద, శ్రీలత, పార్వతి, మల్లేశ్వరి, కొండగొర్ల లక్ష్మి, స్వరూప పాల్గొన్నారు. మందమర్రి స్థానిక సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ మేకల ప్రసాద్ కేక్ కట్ చేశారు. మందమర్రిలో ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు తన నివాసంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. సీఐ రాంచందర్‌రావు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



చెన్నూర్‌రూరల్: కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కోటపల్లి: కేక్ కట్ చేస్తున్న ఎస్సై, సిబ్బంది



మందమర్రిరూరల్: సీఎస్ఐ చర్చిలో..

హలో సాక్షి..
బెల్లంపల్లి (ఆర్సీ) : 9701909596
తాండూర్ : 9440938410
కాసిపేట : 9491466824
నెన్నెల : 9908762003
వేమనపల్లి : 9951984959
భీమిని : 9989745832

సాక్షి మంచిర్యాల
మన బెల్లంపల్లి
మంగళవారం | జనవరి | 2 | 2018



రోడ్డు సమస్య పరిష్కరించాలి



కాసిపేట: మండలంలోని ఎన్‌టీఆర్ నగర్‌లో ప్రధాన మార్గం రోడ్డులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వాహనాలు నడవడం ఇబ్బందిగా మారుతుంది. వర్షకాలంలో నరకం చూస్తున్నాం. ద్విచక్ర వాహనదారులు కిందపడిపోయే పరిస్థితి ఉంది. కార్లు, ఆటోరిక్షాలు ఇళ్ల ముందుకు రాలేని పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలి.

- పాలకుర్తి కృష్ణ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు



బెల్లంపల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య



వేమనపల్లి: చర్చిలో కేక్ కటింగ్..



నెన్నెల: ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న చిన్నారులు

బెల్లంపల్లి: పట్టణంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజా శ్రేయస్సే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేస్తామని వెల్లడించారు.

శివాలయంలో పూజలు..

బెల్లంపల్లి శివారులో ఉన్న శివాలయంలో ఎమ్మెల్యే చిన్నయ్య నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ సుభాష్ రావు, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ ఎస్. పెద్దన్న, సర్పంచ్‌లు అనిత, కృష్ణమూర్తి, టీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజా సంఘాల బాధ్యులు, కార్యకర్తలు ఉన్నారు.

వేమనపల్లిలో...

వేమనపల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఏ ఇంట చూసినా సందడి వాతావరణ నెలకొంది. ఆదివారం అర్ధరాత్రి కేక్‌లు కట్ చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సెల్‌ఫోన్ మెసేజ్‌లు, గ్రీటింగ్‌లతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. నీల్వాయి చర్చిలో ఫాస్టర్ పుల్లయ్య, ఎంపీటీసీ జరీనాసాబీర్ ఆధ్వర్యంలో స్వీట్‌లు పంపిణీ చేశారు. గ్రామాల్లో ఎక్కడా డీజేలు, మందుబాబుల అల్లర్లు లేకుండా నీల్వాయి ఎస్సై భూమేష్ పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు.

నెన్నెలలో..

నెన్నెల: మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు, యువత కేరింతలు కొడుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆనందోత్సహాల మధ్య నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇళ్ల ముందు మహిళలు వివిధ రంగులతో అందమైన ముగ్గులు వేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

తాండూర్‌లో..

తాండూర్: మండలంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి కేక్‌లు చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇళ్లల్లో ప్రత్యేకంగా వంటలు చేసుకుని విందు భోజనాలు చేశారు. తాండూర్, మాదారం టౌన్‌షిప్, అచ్చులాపూర్, రేచిని, కాసిపేట, కిష్టంపేట, కొత్తపల్లి, తంగళ్లపల్లి, ఐబీ తదితర ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. సోమవారం ఉదయం ఇళ్ల ఎదుట మహిళలు అందమైన ముగ్గులు వేసి తీర్చిదిద్దారు. తహసీల్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ ఉద్యోగులు నూతన సంవత్సర వేడుకలు జరిపారు. తహసీల్దార్ రామచంద్రయ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

బొగ్గు గనులపై..



కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్ రామచంద్రయ్య

తాండూర్: బెల్లంపల్లి ఏరియా బొగ్గు గనులపై నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బీపీఏ ఓసీ- 2 ఎక్స్‌టెన్షన్ వద్ద కార్మికులతో కలిసి సింగరేణి అధికారులు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సింగరేణి విభాగాల్లోనూ కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి.

కాసిపేటలో..

కాసిపేట: మండలంలోని సోమగూడెం, కాసిపేట, దేవాపూర్, ముత్యంపల్లి, యాప. ధర్మరావుపేట, దుబ్బగూడెం, తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు అన్నివర్గాల వారు ఘనంగా నిర్వహించారు. రాత్రి విందు వినోదాలతో పాటు కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పిల్లలు, యువతీ యువకులు, పెద్దలు సంబరాల్లో మునిగితేలారు.

భీమినిలో...

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తెల్లవారుజామునే ఇంటి ముంగిట్లో ముగ్గులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. యువకులు, చిన్నారులు సంబరాల్లో మునిగా తేలారు. సోమవారం ఉదయం ఒకరికొకరు కొత్త సంవత్సర శుభకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో రద్దీ పెరిగింది.



సోమగూడెంలో కేక్ కట్ చేసి వేడుకలు చేసుకుంటున్న యువకులు

న్యూస్ బాక్స్

విశ్వేశ్వరాలయ స్థలానికి కొలతలు

వేమనపల్లి: వేమనపల్లిలోని పురాతన విశ్వేశ్వరాలయం వద్ద మండల సర్వేయర్ నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కొలతలు చేశారు. సుమారు 10 గుంటల స్థలం ఉన్నట్లు గుర్తించారు. ఆలయ కమిటీ సభ్యుల విన్నపం మేరకు కొలతలు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ ఆవరణతో కూడిన డిజైన్ మ్యాప్ ఆలయ కమిటీకి అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు పూజారి వెంకన్నశర్మ, కమిటీ అధ్యక్షుడు గాడిపల్లి నారాయణ, సభ్యులు నాగభూషణం తెలిపారు.

షార్ట్‌ఫిలిం పోస్టర్లు విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న యువకులు

నెన్నెల: మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులకు కలిసి రూపొందించిన యువతరం షార్ట్‌ఫిలిం పోస్టర్లను జాగృతి యువత జిల్లా అధ్యక్షుడు హరీశ్‌గౌడ్ చేతుల మీదుగా సోమవారం విడుదల చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దర్శకుడు అంజిచారి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయిలో స్థిరపడాలనే లక్ష్యంతో ఈ షార్ట్‌ఫిలిం చిత్రీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాపర్తి ప్రవీణ్, రేవెల్లి నరేశ్, గట్టు రాజేశ్, కంపెల రాజేశ్, ఆది కుల్దర్ణి ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

లోకల్ వాయిస్

బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలి



తాండూర్: నూతనంగా చేపట్టబోయే ఫోర్ లేన్ నిర్మాణంలో భాగంగా తాండూర్‌లో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలి. పాత హైవే నుంచే ఫోర్‌లేన్ నిర్మాణం చేపడితే వ్యాపార, వాణిజ్య సముదాయాల వారు, శాశ్వత నిర్మాణాలు ఏర్పరచుకున్న వారు నష్టపోయే ప్రమాదం ఉంది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలి.

- జాడి నర్సయ్య, తాండూర్

ప్రత్యామ్నాయం ఆలోచించాలి



తాండూర్: ఫోర్‌లేన్ నిర్మాణంలో రోడ్డు వెడల్పు కోసం అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. ప్రజలకు పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లకుండా పనులపై దృష్టి పెట్టాలి. ఫ్లై ఓవర్ కాని, బైపాస్ రోడ్డు కానీ నిర్మిస్తే స్థిర నివాసాలకు నష్టం జరగకుండా ఉంటుంది.

- గోకర్ణం జగన్మోహన్‌చారి, తాండూర్



హలో
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ
వెంకటరమణ
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00





బతుకు ప్రయాణం.. జీవన సరాగము

భీమిని: ఉన్న ఊరును వదిలి బతుకుదెరువు కోసం పిల్లా పాపలతో వలస వచ్చిన వారి ప్రయాణం ఇలా రోడ్ల వెంట సాగుతోంది. తిండి సంగతి ఎలా ఉన్నా తాగునీరు, అవసరాల కోసం తిప్పలు పడాల్సి వస్తుంది. బట్టలు శుభ్రపర్చడం కోసం రోడ్డు పక్కన గుంతలోని నీటిని వాడుకుంటున్నారు. కన్నెపల్లి మండలం జన్కాపూర్‌లో మిషన్ భగీరథ పైపులైన్ కోసం తోడిన గుంతల్లో చెరువు నుంచి చేరిన మురుగు నీరే వీరికి ఆధారమవుతుంది. పొట్టకూటి కోసం చలిని సైతం లెక్క చేయకుండా పిల్లా పాపలతో మైదానాల్లో గుడిసెలు ఏర్పాటు చేసుకొని పత్తిసేకరణకు వెళ్తున్నారు.

గిరిజన గ్రామాల్లో పోలీసుల వేడుకలు

కాసిపేట: మండలంలోని అచ్యుతరావుగూడ, మద్దిమాడ తదితర గిరిజన గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి, సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిపారు. బందోబస్తులో భాగంగా మండలానికి వచ్చిన సీఐ సదయ్య, దేవాపూర్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులకు అవగాహన కల్పించారు. అనవవరంగా పుకార్లు నమ్మి వివాదాల్లో రెచ్చిపోవద్దని సూచించారు. ప్రతిఒక్కరూ సామరస్యంగా ఆలోచించి ముందుకు సాగాలని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రకటనలు నమ్మి ఆవేశాలకు లోనుకావద్దన్నారు. కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు.

వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మృతి



అక్బర అలీ

నెన్నెల: వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి, కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ గుండెపోటుతో సోమవారం మృతిచెందారు. ఈ మేరకు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మైలారం శ్రీనివాస్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణం పోస్టాఫీస్ బస్తీకి చెందిన అలీ కుటుంబ సభ్యులను శ్రీనివాస్ పరామర్శించారు. ఉమ్మడి జిల్లాలో వాలీబాల్ క్రీడా రంగానికి అలీ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా గ్రామీణ, గిరిజన తండాల యువకులను ప్రోత్సహిస్తూ వాలీబాల్ క్యాంపులను నిర్వహించి శిక్షణ ఇప్పిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడేలా తయారు చేశారని గుర్తు చేశారు. పరామర్శలో ఆయనతో పాటు వాలీబాల్ సీనియర్ కోచ్ గోగుల నరేశ్ ఉన్నారు.

కార్మికులకు ఎస్ఎల్‌పీ పదోన్నతులు



పదోన్నతుల దస్త్రాన్ని అందజేస్తున్న అధికారులు

తాండూర్: బెల్లంపల్లి ఏరియా బీపీఏ ఓసీపీ– 2 (ఎక్స్‌టెన్షన్)లో పని చేస్తున్న పది మంది కార్మికులకు పదోన్నతులు లభించాయి. సోమవారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కార్మికులకు పదోన్నతి ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. గోలేటి వన్ ఇంక్‌లైన్ గనికి చెందిన నలుగురు కార్మికులకు, ఓసీపీ కార్మికులు 6 గురికి లెటర్లు అందజేశారు. ఈ మేరకు గని ఇన్‌చార్జి మేనేజర్ ఐ.రమేశ్ ఉత్తర్వుల ప్రతులు అందించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గని అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

రంగవల్లుల ప్రదర్శన



సోమగూడెంలో సింగరేణి ముగ్గు

కాసిపేట: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మహిళలు ఒకరికొకరు పోటీపడుతూ ఇళ్ల ముందు రంగవల్లుల ప్రదర్శన నిర్వహించారు. వివిధ రంగులతో ముగ్గులు వేసి సంతోషంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమగూడెంలోని కార్మిక కుటుంబం తెలంగాణ, సింగరేణి సంస్థ పేరుతో ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. కృష్ణవేణి అనే గృహిణి సొంత సంస్థపై ముగ్గుప్రదర్శించి అభిమానం, విశ్వసనీయత చాటుకున్నారు. ఏరియాలు సింగరేణి సింబాల్‌తో ముగ్గును వేశారు.

మారమ్మ బోనాల సందడి

నెన్నెల: మండల కేంద్రంలోని పోచమ్మవాడలో మారమ్మ బోనాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గిరిజనులు నియమ నిష్టలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు బోనాలను ఎత్తుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అక్కడి నుంచి పోచమ్మ గుడి వద్దకు భాజాభజంత్రీలతో నృత్యాలు చేస్తూ అమ్మవారికి నైవేద్యం అర్పించారు. పిల్లా, పాపలతో పాడిపంటలతో చల్లంగా చూడు తల్లి, మమ్ముల్ని దీవించమ్మ అని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.



బోనాలు పోస్తున్న గిరిజన మహిళలు

కుల,మత రహిత సమాజం కోసం సైకిల్ యాత్ర

బెల్లంపల్లి: మున్సిపాలిటీ పరిధి రైల్వే రడగం బాల బస్తీకి చెందిన నాదిర్‌షా నక్వీ కుల,మత రహిత సమాజం కోసం సోమవారం సైకిల్‌పై ప్రచార యాత్ర చేశారు. నూతన సంవత్సరం రాకను పురస్కరించుకుని పలు బస్తీలలో ఆయన ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా వ్యవహరించి, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేద్కర్ మార్గదర్శకంలో అందరూ నడుచుకోవాలని సూచించారు.



ప్రచారం చేస్తున్న నక్వీ

కిడ్నాప్ కేసు నమోదు

కాసిపేట: మండలంలోని లంబాడి తండా గ్రామానికి చెందిన బాదావత్ కృష్ణపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ సోమవారం విలేకరులతో తెలిపారు. గత శనివారం రాత్రి మైనర్ శ్రావణ్య అదృశ్యం కాగా ఆదివారం కృష్ణను వివాహం చేసుకున్నారు. అనంతరం పోలీసులను ఆశ్రయించారు. కృష్ణపై కిడ్నాప్ కేసు నమోదు చేయాలని శ్రావణ్య తల్లిదండ్రులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా సదరు యువతి మైనర్ కావడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

వేమనపల్లిలో సంత ఏర్పాటు చేయండి

వేమనపల్లి: మండల కేంద్రంలో వారసంత ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సంత ఏర్పాటు వల్ల గ్రామీణులకు స్థానికంగా కూరగాయలు, చేపలు, వివిధ రకాల సరుకులు అందుబాటులో ఉంటాయని పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అటవీశాఖ విశ్రాంతి భవనం ఎదుట ప్రతి గురువారం సంత నిర్వహించేవారు. గత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సంత నిలిపివేశారు. ఈ సంవత్సరం కూడా సంత వేలం వేసి ప్రారంభించాలని కోరుతున్నారు. ఈ దిశగా అధికారులు చర్య తీసుకోవాలని అంటున్నారు.

ఇంటర్వ్యూ

రైతులు జాగ్రత్త వహించాలి

అంశం : పశువులకు సోకే జబ్బులు, నివారణ చర్యలు

మాసు సుజాత, పశువైద్యాధికారి, బెల్లంపల్లి



బెల్లంపల్లి: పశువుల యాజమానులు మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు తగు జాగ్రత్తలు వహించాలని మండల పశువైద్యాధికారి మాసు సుజాత సూచిస్తున్నారు. పశువులకు సోకే జబ్బులు, నివారణ చర్యలపై 'సాక్షి' ఆమెను పలకరించింది.

సాక్షి: మూగజీవాలకు ఎలాంటి జబ్బులు వస్తాయి?

పశువైద్యాధికారి: సీజన్‌కు అనుగుణంగా మూగజీవాలకు జబ్బులు వస్తాయి. ఒక్కో సీజన్‌లో ఒక్కో తీరైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వీటిని ఎప్పటికప్పుడు గమనించి వెంటనే చికిత్స చేయించాలి. వ్యాధి నిరోధక టీకాలు కూడా ఇప్పించాలి.

సాక్షి: ప్రస్తుతం తీరైన టీకాలు వేస్తున్నారు?

పశువైద్యాధికారి: ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నాం. గ్రామాల వారీగా వెళ్లి ఆవులు, గేదెలకు టీకాలు ఇప్పిస్తున్నాం. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే మూగజీవాల ప్రాణాలకే ప్రమాదం వస్తుంది.

సాక్షి: రైతులకు మీరిచ్చే సూచనలు?

పశువైద్యాధికారి: పశువులు కూడా మానవుల్లాగే ప్రాణమున్న జంతువులన్నది మర్చిపోవద్దు. ఆరోగ్య సంరక్షణ విషయంలో ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి. నోరులేని మూగజీవాల ప్రాణాలకు ముప్పు రాకుండా చూడాలి. వర్ధ్య పదార్థాలు, ప్లాస్టిక్ కవర్లు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

మంగళవారం
జనవరి | 2 | 2018
సాక్షి

సమస్యలతో'రణం'

- జంగుబాయి పుణ్యక్షేత్రంలో కనీస సౌకర్యాలు కరువు
- రాళ్ల బాటే శరణ్యం..
- టొప్లకసలో ఇంకిపోయిన నీరు
- కనిపించని మరుగుదొడ్లు, సత్రాలు
- విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు
- పట్టించుకోని తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు
- నెల రోజుల ఉత్సవాలపై నిర్లక్ష్యం!



మైసమ్మకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

దక్షిణభారత దేశంలోని మొట్టమొదటి అతిపెద్ద ఆదివాసీ జాతర జంగుబాయి క్షేత్రంలో జరుగుతుంది. పుష్యమాసం నుంచి ప్రారంభమై నెల రోజులపాటు నిరాటంకంగా కొనసాగే ఉత్సవానికి ఆరు రాష్ట్రాలకు చెందిన ఆదివాసీలు వచ్చి తమతమ మొక్కులు తీర్చుకుంటారు. తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాల పాలనలో జంగుబాయి క్షేత్రం ఉన్నా సౌకర్యాలు మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు. ఉండేందుకు సత్రాలు లేక.. నడిచేందుకు రోడ్డు లేక.. తాగేందుకు మంచినీరు లేక కలుషిత నీటినే తాగుతూ దేవదిపై భారం మోపుతున్నారు ఆదివాసీలు. వందల సంవత్సరాల చరిత్రగల ఈ పుణ్యక్షేత్రం సమస్యలతో 'రణం' చేస్తోంది.. జంగుబాయి పుణ్యక్షేత్రం సమస్యలపై కథనం!


కెరమెరి(ఆసిఫాబాద్): కెరమెరి మండలం పరంధోళి గ్రామ పంచాయతీలోని మహారాజ్‌గూడ అడవుల్లో బస చేసిన జంగుబాయి వనక్షేత్రం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. కనీస సౌకర్యాలు లేక జంగుబాయి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ ఆలయంపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయి. ఇక్కడికి వచ్చే తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాష్ట్రాల ఆదివాసీ భక్తులు అవస్థలు పడుతున్నారు. జంగుబాయి క్షేత్రంలో వెట్టి తుంరం, కొడప, రాయిసిడాం, సలాం, మరప, హెర్రకుంరం, మండాడి గోత్రాలకు చెందిన వేలాది మంది సమస్యల మధ్యే మొక్కులు చెల్లించుకుంటున్నారు. రెండేళ్ల క్రితం ఎంపీ నగేశ్ ఆలయానికి వెళ్లేందుకు కొద్ది దూరం సీసీ రోడ్డు వేయించారు, 9 సోలార్ లైట్లు అందించారు. కానీ ఇప్పటికీ ఇంకా చాలా సమస్యలు భక్తులను వెంటాడుతున్నాయి.

ఎండిపోయిన టొప్లకస

జంగుబాయి సన్నిధిలో నీటి ఎద్దడి భక్తులను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. ఈ సంవత్సరం వర్షాలు అనుకున్న స్థాయిలో కురవక పోవడంతో జంగుబాయి టొప్లకస(వాగు) ఎండిపోయింది. రెండు కిలో మీటర్ల దూరంలోని మహారాజ్‌గూడ నుంచి ఎడ్లబండ్లపై డ్రమ్ముళ్లతో నీళ్లు తీసుకొచ్చి భక్తులు వంట, తాగునీరు, ఇతర అవసరాలకు వాడుకుంటున్నారు.

జంగుబాయి దర్శనం..

గుహలో బస చేసిన జంగుబాయి దర్శనానికి ముందు గిరిజన సంప్రదాయం, ఆచారవ్యవహారాల ప్రకారం టొప్లకస నీటితో కాళ్లు శుభ్రం చేసి అమ్మవారిని దర్శించుకోవాల్సి ఉంటుంది. కానీ టొప్లకసలో నీటికి బదులు రాళ్లు దర్శనమిస్తుండడంతో కాళ్లు కడుక్కోకుండానే జంగుబాయిని దర్శించుకోవాల్సి వస్తోంది. జాతర ప్రారంభమైన నేపథ్యంలో భారీ సంఖ్యలో కటోడాలు, పేటేలు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివస్తున్నారు. వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నారు.



నీరు లేక ఎండిపోయిన టొప్లకస



ఎడ్ల బండిపై నీళ్లు తీసుకవస్తున్న భక్తులు



జంగుబాయి క్షేత్రానికి వెళ్లే దారి..



ఇదే జంగుబాయి గుహ

రాళ్లు, ముళ్లపైనే నడక..

భక్తులు జంగుబాయిని దర్శించుకునేందుకు కెరమెరి నుంచి అనార్‌పల్లి, పరంధోళి మీదుగా క్షేత్రానికి వెళ్తారు. సుమారు 40 కిలో మీటర్ల దూరంలో జంగుబాయి గుహ ఉంటుంది. ఉమ్రి వరకు తారు రోడ్డు ఉన్నా.. మరో 20 కిలో మీటర్లు కచ్చా రోడ్డు ఉండి, ఐదు కిలో మీటర్లు పూర్తిగా రాళ్లు రప్పలు, ముళ్లతో కూడుకున్న రోడ్డు ఉంటుంది. భక్తులు ఎలాంటి పాదరక్షలు ధరించకుండా కాలిబాటతో రావడం ఇక్కడి ఆచారం. పాదచారులతో పాటు వాహనదారులు ఈ దారివెంట వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు. మరో వైపు శంకర్‌లొద్దిలో కొలువై ఉన్న శివశంకరుడి క్షేత్రమైన సిద్ధికస నుంచి కూడా జంగుబాయికి చేరుకోవచ్చు. అది పూర్తిగా అడవిలోని పిల్లదారి.

కనీస వసతులు కరువు..

సత్రాలు లేక వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ ఉండేందుకు ఇక్కడ ఇబ్బంది పడుతున్నారు. ఉన్న రెండు సత్రాలు ఒకటి మేళంతో నిండిపోతుంది. ఒక్కో రోజు పదేసి మేళాలు ఎడ్ల బండ్లపై వస్తున్నాయి. రెండు రోజులు గడపాల్సి ఉన్నా అది పూర్తిగా ఆరుబయటే. ప్రస్తుతం చలిలో సైతం వణుకుతూ ఆదివాసీలు మొక్కులు చెల్లించుకుంటున్నారు. శాశ్వత సత్రాలను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ సౌకర్యం లేక రాత్రి వేళ్లలో పూజా కార్యక్రమాలను దీపాల వెలుగులోనే ముగించేస్తున్నారు. మరుగుదొడ్లు లేక భక్తులు చెంబు చేతపట్టి అడవి బాట పడుతున్నారు. మహిళల బాధలు వర్ణనాతీతం.

ప్రత్యేక నిధి కేటాయించాలి..



జంగుబాయి ఆలయాభివృద్ధి కోసం ప్రత్యేక నిధిని కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 10 లక్షలు ఆలయ నిర్వహణ కోసం మంజూరు చేస్తున్నప్పటికీ ఇతర శాశ్వత నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేయడం లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలి.

- మరప బాజీరావు, జంగుబాయి ఆలయ కమిటీ చైర్మన్

తాగునీరు, సత్రాలు ఏర్పాటు చేయాలి



తాగునీటి కోసం చేతిపంపులు లేక దూరం నుంచి నీటిని తీసుకవచ్చి దాహార్తి తీర్చుతున్నాం. జంగుబాయి క్షేత్ర పరిసరాల్లో బోరింగు వేయాలి. ఉండేందుకు సత్రాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. అనేక మంది భక్తులు ఆరుబయటే చలిలో ఉంటున్నారు.

- కోవ దేవ్‌రావు, ఐటీడీఏ ఏటీడబ్ల్యూఏసీ డైరెక్టర్

- దర్శనీయ ప్రదేశాలెన్నో..
- జాగ్రత్తలు, నిబంధనలు పాటిస్తే యాత్ర శుభప్రదం
- శబరిమలైలో ప్లాస్టిక్ నిషేధం
- భక్తులకు ఉచిత అన్నదానం



శబరి క్షేత్రంలో ఇరుముడితో అయ్యప్పస్వాములు

మైసూర్ రాజాప్యాలెస్

మైసూర్‌లోని చాముండేశ్వరి ఆలయం

ఇరుముడి ఎత్తుకుని కొండల్లో కాలినడకన వెళ్తున్న అయ్యప్పస్వాములు(ఫైల్)

శబరి దారిలో..

భైంసా(ముథోల్): మండలకాలం దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని శబరియాత్రకు సిద్ధమవుతున్నారు. కేరళలోని శబరిమలైకి వెళ్లేందుకు మాలధారులు రైలు, బస్సు, ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దారి వెంట ఆహ్లాదకరమైన వాతావరణం, ఆకర్షణీయ ప్రదేశాలు ఆకట్టుకుంటున్నాయి. ఎన్నో వింతలు, విశేషాలతో కూడిన 'శబరిదారి'పై 'సాక్షి' ప్రత్యేక కథనం..

ప్లాస్టిక్ నిషేధం...

కొన్నేళ్లుగా డిసెంబర్, జనవరి మాసాల్లో శబరియాత్రకు వెళ్లే భక్తుల సంఖ్య కోట్లకు దాటింది. భక్తులు గుట్ట ప్రాంతాల్లో పెద్దపాదం, చిన్నపాదం నడిచి వెళ్లే మార్గాల్లో వెంట తినుబండారాలను తీసుకువెళ్తున్నారు. దారి పొడవునా ఇరుముడి నెత్తిన పెట్టి స్వామి శరణుఘోష చెబుతూ నడిచి వెళ్లేవారు ఆకలవుతున్న సమయంలో తమ వద్ద ఉన్న అల్పహారాలు తీసుకుంటారు. అల్పహారాలన్నీ నూనెతో తయారుచేస్తారని దుస్తులకు అంటకుండా ప్లాస్టిక్ కవర్లలో వాటిని నింపుకుంటున్నారు. చాలా మంది అల్పాహారాలను మోయలేక తిరుగు ప్రయాణంలో అడవిలోనే పారేస్తున్నారు. దట్టమైన దండకారణ్యంలో ఏనుగులు, జీవరాసులు, ఎలుగుబంట్లు నూనె పదార్థాలను తినేందుకు వస్తున్నాయి. ప్లాస్టిక్‌లో కట్టి ఉండడంతో వాటిని తిని చనిపోతున్నాయని పర్యావరణ, జంతుప్రేమికులు కేరళ కోర్టుకు వెళ్లారు. అక్కడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అడవి జంతువులు ఎక్కువగా చనిపోతున్న కారణంతో అడవి మార్గాన పాదయాత్రను నిషేధించాలని సూచించారు. కానీ అయ్యప్పస్వామి మాలధరించిన వారంతా ఇలా ఇరుముడి ఎత్తుకుని నడిచివెళ్తారని అందుకు నిషేధం సరికాదని ఏదైనా మార్గం చూపించాలని తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అయ్యప్పస్వామి సేవా సంఘాలు కోరాయి. దీంతో ఓ కమిటీని వేసి నిర్ణయం వెలువరించారు. ఇకపై శబరి యాత్రకు వచ్చేవారు ప్లాస్టిక్ తీసుకురావద్దని నిషేధాజ్ఞలు జారీ చేశారు. మాలధారులు స్వామివారికి సమర్పించే ఇరుముడిలోనూ పూజ ద్రవ్యాలు ప్లాస్టిక్‌లో ప్యాకింగ్ చేయరాదని కమిటీ సభ్యులు సూచించారు. దీంతో పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్‌తో కాకుండా ఎకో ఫ్రెండ్లీ ఇరుముడి కిట్లు అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో శబరి యాత్రకు వెళ్లేస్వాములు ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించాలి. కేరళ రాష్ట్రంలో జామర్ల ద్వారా చెకింగ్ చేస్తున్నారు. దీంతో అక్కడ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించారు. ఎరిమెలి, పంబ, శబరిమలై ప్రాంతాల్లోనైతే పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం విధించారు. పంబా నదిలో స్నానాలు చేసిన స్వాములు షాంపులు, సబ్బులు వాడరాదని పాత దుస్తులు అందులో వేయరాదని చెబుతున్నారు.

యాత్ర దారిలో దర్శనీయ స్థలాలు...

అయ్యప్ప మాలధారులు శబరి దారిలో కర్నూలు జిల్లాలోని నల్లమల అడవుల్లో ఉన్న శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకోవచ్చు. ఇక్కడే శ్రీశైలం పవర్ ప్రాజెక్టు ఉంది. మంత్రాలయం కూడా సమీపంలోని తుంగభద్ర నదీ తీరాన ఉంది. యాత్రికులు, మాలధారులు ఇక్కడ రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవచ్చు. అనంతపురం జిల్లాలో పుట్టపర్తి సత్యసాయిబాబా, చిత్తూరు జిల్లాలో కాణిపాకం, తిరుమల తిరుపతి దేవస్థానం దర్శించుకోవచ్చు. తమిళనాడు రాష్ట్రంలో కృష్ణగిరి జిల్లాలో భవాని ఆలయం ఉంది. సుప్రసిద్ధక్షేత్రాలైన పలని ఇక్కడే ఉంది. ఇదేదారిలో గురువయ్యూర్, మురుడేశ్వర్, ధర్మస్థలి ఆలయాలను దర్శించుకోవచ్చు.

జాగ్రత్తలు ఇవి..

- శబరికి వెళ్లే స్వాములు పూర్తిగా వివరాలు తెలిసిన గురుస్వాములతో కలిసి ఉండాలి.
- ఇరుముడితో ఒక జత దుస్తులు తీసుకెళ్లాలి. అదనపు సామగ్రి తీసుకెళ్లవద్దు.
- పెద్దపాదంలో పాదయాత్ర చేసేటప్పుడు రాత్రిపూట ఎక్కడపడితే అక్కడ విశ్రాంతి తీసుకోవడం మంచిది కాదు. పెద్దపాదంలో విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన షెడ్లలోనే స్వాములు సేదతీరాలి.
- పాదయాత్ర చేసే స్వాములు చేతిలో కర్ర, టార్చ్‌లైట్ వెంట ఉంచుకోవాలి. రాత్రి సమయంలో టార్చ్ సహాయంతో పాదయాత్ర చేయాలి. దొంగల విషయంలో మాలధారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.
- పూర్తి కండీషన్‌లో ఉన్న వాహనాన్ని ఎంచుకుని అనుభవం, నైపుణ్యం, లైసెన్సు ఉన్న డ్రైవర్లను తీసుకువెళ్లాలి. వాహనాలకు సంబంధించిన అన్నిపత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చూసుకోవాలి.
- యాత్ర స్వాములు వీలైనంత వరకు సమూహంగా ఉండే ప్రయత్నం చేయాలి.
- ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. మాత్రలను, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలి.
- పెద్దపాదం నడిచేవారు ఆరోగ్యం సహకరించక ముందుకు వెళ్లలేమని అనుకుంటే అయ్యప్ప సన్నిధానానికి తీసుకువెళ్లేందుకు డోలి(పల్లకి) సేవకులు సిద్ధంగా ఉంటారు. ఈ డోలిలో ఒక్కో మనిషికి రూ.1000 నుంచి రూ. 1500 తీసుకుని ఇందులో తీసుకువెళ్తారు. మార్గమధ్యంలో మెడికేట్ వాటర్ మాత్రమే తాగాలి. అక్కడి ప్రభుత్వం మెడికేట్ వాటర్‌తోపాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. వర్షం కురిస్తే స్వాములు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి.

అడుగడుగునా సహాయం...

శబరిమలైలో అడుగడుగునా సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. దారిపొడవునా అత్యవసర వైద్యశిబిరాలు, సేద తీరేందుకు విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, పడుకునేందుకు పెద్ద పెద్ద హాల్‌లు నిర్మించారు. ఒకేసారి నడవలేనివారు విశ్రాంతి తీసుకుంటూ మెల్లగా పాదయాత్రను ముందుకు తీసుకువెళ్లేలా బృంద సభ్యులు సహకరించి యాత్రను పరిపూర్ణం చేసుకోవాలి. శబరియాత్ర పొడవునా పుణ్యక్షేత్రాల్లో పాదయాత్ర మార్గాల్లో అయ్యప్ప సేవా సమితిలు అల్పహారం, అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేశాయి. స్వాములు సద్వినియోగం చేసుకోవాలి.

చిన్నపిల్లలు ఉంటే...

శబరి యాత్రలో పదేళ్ల వయస్సు లేదా అంతకంటే తక్కువ వయసుగల పిల్లలను తీసుకువెళ్లే స్వాములు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల జేబుల్లో సంబంధిత అడ్రస్ వివరాలు, ఫోన్ నంబర్లను రాసి ఉంచాలి. ఆ ప్రాంతంలో అందరికీ అర్థమయ్యేలా ఇంగ్లిష్‌లోనే రాయాలి. సాధ్యమైనంత మేర పిల్లల చేతులకు వాచీలాగా తెల్లని టేపును అతికించి పెద్దల ఫోన్ నంబర్లను రాయడం శ్రేయస్కరం. పిల్లలు భక్తుల రద్దీలో తప్పిపోయినా చేతి అతికించిన టేపుపై రాసి ఉన్న నెంబరుకు ఫోన్‌చేసే అవకాశం ఉంటుంది. అదేవిధంగా పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వారిని వెంట తీసుకెళ్లిన వారు కొన్ని మాత్రలను తీసుకెళ్లాలి. ప్రయాణంలో గాయాలైనా, ఇతర ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రథమ చికిత్స చేసేటట్లుగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వెంట తీసుకెళ్లాలి.

కేరళరాష్ట్రంలో...

కేరళకు చేరుకున్న అయ్యప్పస్వాములు అక్కడి ప్రకృతి అందాలను తిలకించవచ్చు. పచ్చని పంట పొలాల మధ్య తీగలు అల్లుకున్నట్లు ఉన్న పల్లెలు, నీటి సోయగాలు, కొండల మధ్య చూడముచ్చటగా ఉన్న జనావాసాలను చూడవచ్చు. ఎరుమెలి చేరుకున్న స్వాములు దర్గా నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. అయ్యప్పస్వాములు దర్గా పక్కనే ఉన్న వావర్‌స్వామిని దర్శించుకుని పతనంతిట్ట జిల్లాలో కొలువైన అయ్యప్పస్వామి సన్నిధానానికి వెళ్తారు. పశ్చిమ కనుమల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో శబరిమలై సన్నిధానం ఉంది. పెద్ద పెద్ద కొండల మధ్య ఉన్న అయ్యప్పస్వామిని పెద్దపాదంలో దర్శించుకునేందుకు స్వాములు ఆసక్తి చూపుతుంటారు. పెద్దపాదం అనేది ఎత్తయిన కొండల మధ్య దట్టమైన అడవుల మధ్యలోంచి వెళ్లాలి. ఈ మార్గంలో అలుదా నది ప్రవహిస్తోంది. అయ్యప్ప స్వాముల యాత్ర పెర్యానపట్టం, చెర్యానపట్టం అనే ప్రాంతాల మీదుగా పవిత్ర పుణ్యనది అయిన పంబకు చేరుకుంటుంది. అయ్యప్ప సన్నిధానానికి 8 కిలోమీటర్ల దూరంలో ప్రవహిస్తున్న పంబ నదిలో దీక్షాపరులు స్నానం చేస్తారు. ఆ తర్వాత 8 కిలోమీటర్లు చిన్నపాదం వరకు నడిచి సన్నిధానానికి చేరుకుంటారు. సన్నిదానంలో 18 బంగారు మెట్లపై అయ్యప్పస్వామి పానవట్టంపై కూర్చున్న భంగిమలో దర్శనమిస్తారు. స్వామి కూర్చున్న తీరు శివలింగాన్ని తలపిస్తుందని, వంపుతిరిగిన ఎడమచేయి మోహిని అవతారాన్ని తలపిస్తుందని భక్తులు భావిస్తారు. 41 రోజులు దీక్ష తీసుకుని ఇరుముడితో వెళ్లిన అయ్యప్పమాలధారులకు 18 బంగారుమెట్లపై నుంచి వెళ్లి స్వామివారిని దర్శించుకునేందుకు అనుమతి ఇస్తారు. సాధారణ భక్తులకు సిమెంట్ మెట్లపై నుంచి అనుమతి ఇస్తారు.

ఎకో ఫ్రెండ్లీ ఇరుముడి సెట్లు తీసుకెళ్లాలి



కేరళలో ప్లాస్టిక్ నిషేధం ఉంది. గతానికి భిన్నంగా పూజాద్రవ్యాలను ప్లాస్టిక్‌లో తీసుకువెళ్లనీయడం లేదు. ఆలయమార్గాల్లో జామర్లను ఏర్పాటుచేసి ఇరుముడిని చెక్‌చేస్తున్నారు. అందులో ప్లాస్టిక్ సామగ్రి ఉంటే అనుమతి ఇవ్వడంలేదు. అందుకే స్వాముల కోసం పూర్తిగా ప్లాస్టిక్ లేకుండా ఎకోఫ్రెండ్లీ ఇరుముడి సెట్లను అందుబాటులో ఉంచాం. అయ్యప్పస్వాములకు శబరి యాత్రను పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగిరావాలని ఆ స్వామివారిని వేడుకుంటున్నాను.

- మంత్రి సాయినాథ్, భైంసా అయ్యప్ప ఆలయ గురుస్వామి